కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ మంగళవారం 8 అక్టోబర్ 2024
సంపుటి: 14, సంచిక: 187, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా శరన్నవరాత్రి

### మహాచండీ అవతారంలో దుర్గమ్మ



2

## రైతుల పట్ల మా చిత్తశుద్ధి ఏమిటో నిరూపించాం

### వివరాలతో లేక రాసిన సీఎం రేవంత్ రెడ్డి

### రైతు సంక్షేమానికి కలసి రావాలని ప్రధానికి వినతి



2

# తుది దశకు మావో తీవ్రవాదం



### ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణ

**తీవ్రవాదం అంతానికి కలిసి పనిచేద్దాం**

**ఆయుధాలు వదిలేసిన 13 వేల మందికి పైగా మావోలు**

**గిరిజనులకు అభివృద్ధి పథకాలు చేర్చాలన్నదే లక్ష్యం**

**మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో అమిత్ షా**

న్యూఢిల్లీ అక్టోబర్ 7 (నిఘా న్యూస్): మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు తీవ్రవాదం అంతం కోసం అన్ని రాష్ట్రాలు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరింది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలేశారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా.. 723 మంది లొంగిపోయారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణగా ..మిగతా 2లో



### వరద పరిహారం

## రూ.11,713 కోట్లు ఇవ్వండి

### కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

హైదరాబాద్ అక్టోబర్ 7 (నిఘా న్యూస్): తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్రమంత్రితో సీఎం రేవంత్ సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన ..మిగతా 2లో

# మూసీ ప్రాజెక్టు మూటల లెక్కలు

### సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనపై కేటీఆర్ విమర్శలు




హైదరాబాద్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): మూసీ ప్రాజెక్టు మూటల లెక్కలు చెప్పేందుకే ముఖ్యమంత్రి హస్తిన పర్యటనలు చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. పేద ప్రజలు గూడు చెదరగొట్టేందుకు ఢిల్లీలో తన భాసులతో మంతనాలు చేస్తున్నారని అరోపంచారు. సిఎం ఢిల్లీ పర్యటనలతో ప్రజలకు ఏం ప్రయోజనం ఒనగురిందో చెప్పాలని కెటిఆర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేవలం పది నెలల కాలంలో 23 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఎంత మేర లబ్ది చేకూర్చారో చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పది నెలలో కాలంలోనే ఢిల్లీకి 23 సార్లు చక్కర్లు కొట్టారని, ఇందులో ప్రజల ప్రయోజనం ఏముందో, ఇప్పటివరకు ముఖ్యమంత్రి పర్యటనల కారణంగా రాష్ట్రానికి వచ్చిన నిధులెన్నో లెక్కలు ప్రకటించాలని అన్నారు. కనీసర్ ఛార్జీల ఖర్చంతా నిధులైనా ఈ రాష్ట్రానికి ..మిగతా 2లో

## పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదు

### సచివాలయం కూల్చేస్తారా అంటూ ప్రశ్న


### హైడ్రా కూల్చివేతలపై అసద్ ఆగ్రహం



నిజామాబాద్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా ..మిగతా 2లో

## కాశ్మీర్, హర్యానాల ఫలితాలపై ఉత్కంఠ

### రెండు రాష్ట్రాల్లో నేడు ఓట్ల లెక్కింపు



న్యూఢిల్లీ అక్టోబర్ 7 (నిఘా న్యూస్): జమ్మూ కశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం ఉదయం ప్రారంభం కానుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను సీఈసీ ఏర్పాటు చేసింది. అందుకోసం భారీగా బలగాలను మోహరించింది. మంగళవారం ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. భద్రత చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులతోపాటు భద్రతా దళాలను మోహరించినట్లు తెలిపింది. అలాగే ఓట్ల లెక్కింపు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించింది. తొలుత 7.30 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని స్పష్టం చేసింది. అనంతరం ఈవీఎంలో నమోదైన ఓట్ల పక్రియ ప్రారంభమవుతుందని సీఈసీ పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా.. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1వ తేదీన జరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 60 శాతంపైగా ఓటింగ్ నమోదయింది. దాదాపు దశాబ్దం తర్వాత జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అదీ కూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ ఓటర్ ఏ పార్టీకి పట్టం కడతాడనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి విజయావకా శాలున్నాయని స్పష్టం చేశాయి. లేకుంటే రాష్ట్రంలో హంగ్ ప్రభుత్వం కొలువు తీరే అవకాశముందని పేర్కొంది. ఇక హర్యానాలో సైతం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో అంటే.. అక్టోబర్ 5న జరిగాయి. ఈ ఎన్నికల్లో 60 శాతానికిపైగా పోలింగ్ నమోదయింది. గతంలో హర్యానాలో వరుసగా జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటింది. అయితే ఈ సారి ఎగ్జిట్ పోల్స్ మాత్రం కాంగ్రెస్ పార్టీ అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుందని స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ.. అదే జరిగితే మాత్రం రాష్ట్రంలో హ్యాట్రిక్ ..మిగతా 2లో

### పాదయాత్ర హామీలను

## అమలు చేస్తాం

### మీడియాతో మంత్రి నారా లోకేష్ స్పష్టం



అమరావతి, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన ప్రతి హామిని అమలుచేసేందుకు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో మంత్రి లోకేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... మారుమూల ప్రాంతాల్లో ఎలాంటి ఆదాయం లేని ఆలయాల్లో ధూప, దీప నైవేద్యాలకు ఇబ్బందిగా ఉందని బ్రాహ్మణులు పాదయాత్ర సందర్భంగా తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి నారా లోకేష్ గుర్తుచేశారు. వారికి ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ధూప, దీప నైవేద్య సాయం రూ.10 వేలకు పెంచినట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలోని 5400 చిన్న ఆలయాల్లో ఎటువంటి ఆటంకం లేకుండా భగవంతుడి సేవకు ఆస్కారం ఏర్పడుతుందని తెలిపారు. అందరి క్షేమం కోరే మనసున్న మంచి ప్రభుత్వం తమదని నారా లోకేష్ వెల్లడించారు. కాగా.. యువగళం పాదయాత్ర ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే ధ్యేయంగా ముందుకు సాగింది. లోకేశ్ 226 రోజులపాటు 3,132 కిలోమీటర్లు నడిచారు. 11 ఉమ్మడి ..మిగతా 2లో

### మోదీ వేసిన పునాదులతో

## వికసిత భారత్

### ట్విట్టర్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): ప్రధాని మోదీ వేసిన పునాదులతో 2047 నాటికి వికసిత భారత్‌ను చూస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారిగా నరేంద్ర మోదీ ప్రమాణం చేసి 23 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆయనకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. సరిగ్గా 23 ఏళ్ల క్రితం ఇదే రోజున నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ..మిగతా 2లో




### 144 మంది అభ్యర్థులు

## డబ్బులు చెల్లింపు

### నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై సీబీఐ వెల్లడి

న్యూఢిల్లీ అక్టోబర్ 7 (నిఘా న్యూస్): నీట్ యూజీ 2024 పేపర్ లీక్ కేసు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసును దర్యాప్తులో భాగంగా సీబీఐ కీలక విషయాలు గుర్తించింది. ఈ వ్యవహారంలో మొత్తంగా ..మిగతా 2లో



2

### ప్రజల నుంచి ఫిర్యాదులు

## హైడ్రా ప్రత్యేక యాప్



## ప్రజల నుంచి ఫిర్యాదులు
# హైడ్రా ప్రత్యేక యాప్

హైదరాబాద్ అక్టోబర్ 7 (నిఘా న్యూస్): హైదరాబాద్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లు గుర్తించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆక్రమణలకు ఆస్కారం లేకుండా హైడ్రా ఓ ప్రత్యేక యాప్‌ను తీసుకొస్తోంది. అందులోనే ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు అవకాశం కల్పించారు. దీని గురించి అధికారులకు ఆయన వివరించారు. ఆక్రమణలు ఎక్కడ జరిగినా క్షణాల్లో హైడ్రాకు తెలిసేలా పటిష్ఠ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రంగనాథ్ తెలిపారు. చెరువుల పరిరక్షణతోపాటు వాటికి పూర్వవైభవం తీసుకొచ్చేలా హైడ్రా కృషి చేస్తోందని చెప్పారు. ఆక్రమణల తొలగింపు తర్వాత వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. తొలి దశలో ఎర్రకుంట, కూకట్‌పల్లి నల్ల చెరువులో పనులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## మూసీ ప్రాజెక్టు మూటల లెక్కలు

మొదటి పేజీ తరువాయి...

తీసుకువచ్చారా..? అని ఎద్దేవా చేశారు. అత్యధిక సార్లు ఢిల్లీ పర్యటన చేసిన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ పర్యటనలు ప్రజల కోసమా లేదంటే కాంగ్రెస్ అధిష్టానాన్ని మెప్పించడానికా..? ఎందుకు ఢిల్లీ వెళ్తున్నారో చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. మూసీలో కొల్లగొట్టే వేల కోట్ల రూపాయల లెక్క చెప్పేందుకే ఆయన ఢిల్లీ వెళ్లారన్నారు. పేదల గూడు కూల్చేందుకు రాహుల్ గాంధీతో, అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర పాలన గాలికి వదిలి గాలిమోటర్ ఎక్కుతున్న రేవంత్ తీరుపైన కెటిఆర్ మండిపడ్డారు.ప్రజల అవసరాలను పక్కన పెట్టి చీటికిమాటికి ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్తుండటం చూస్తుంటే ప్రజలకు మంచి చేయటం కన్నా ఢిల్లీ బాసులకు జై కొడితే తన సీటుకు ఎలాంటి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లున్నారని కెటిఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పది నెలల పాలనలో తెలంగాణలో ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరని అన్నారు. అటు ఢిల్లీ హైకమాండ్ కూడా రేవంత్ రెడ్డి పాలనపై సంతోషంగా లేనందునే పదే పదే పిలుస్తూ ఆయనకు చీవాట్లు పెడుతున్నట్లుందని పేర్కొన్నారు. కేవలం పది నెలల కాలంలోనే ఇన్ని సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారంటే ఇదే లెక్కలో ఐదేళ్లలో మరో 125 సార్లు ఢిల్లీ వెళ్లే అవకాశం కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రజలు అధికారం ఇచ్చింది ఢిల్లీకి గులాంగిరి చేసేందుకు కాదు?పేదలకు మంచి చేసేందుకన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించాలని సూచించారు. కేవలం ఢిల్లీలో అధిష్టానాన్ని కలిసేందుకు వెళ్లి రాష్ట్రానికి నిధులు తెస్తామంటూ రేవంత్‌రెడ్డి వేసుకున్న ముసుగు ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. పదే పదే పాలనను గాలికి వదిలి ఢిల్లీకి వెళ్తున్న అంశాన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలను పక్కన పెట్టి ప్రజలకు మంచి చేసే పనిలో నిమగ్నం కావాలని సూచించారు. ఇకనైనా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దల ముందు తాకట్టు పెట్టడం మాని ఓట్లేసి గెలిపించిన ప్రజలకిచ్చిన హామీల అమలుపైన దృష్టిసారించాలని కెటిఆర్ ముఖ్యమంత్రికి హితవు పలికారు.

## కాశ్మీర్, హర్యానాల ఫలితాలపై ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి...

విజయాన్ని సొంతం చేసుకుంటామని బీజేపీ అగ్రనేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మరి హర్యానా ఓటరు ఎవరి పట్టం కట్టేది.. బీజేపీకా? లేకుంటే కాంగ్రెస్ పార్టీకా? అనేది మంగళవారం సాయంత్రం నాటికి తెలిపోనుందన్నది సుస్పష్టం. ఈ ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్ది రోజులకే మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు నగరా మోగనుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నవంబర్‌లో జరిగే అవకాశముందని సమాచారం.

## మోదీ వేసిన పునాదులతో వికసిత్ భారత్

మొదటి పేజీ తరువాయి...

ప్రమాణస్వీకారం చేశారని పవన్ కల్యాణ్ తెలిపారు. విప్లవాత్మక నిర్ణయాలతో కోట్లాది మంది భారతీయుల జీవితాలను మార్చడం ఆ రోజుతోనే మొదలైందని అన్నారు. ఆయన నాయకత్వంలో మన దేశం విశ్వవ్యాప్తంగా కీర్తిని పొంది.. అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని చెప్పారు. త్వరలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని వ్యాఖ్యానించారు. ఇన్నేళ్లుగా అంకిత భావంతో పనిచేస్తూ ప్రజా సేవ కంటే మరేది ముఖ్యం కాదని మోదీ నిరూపించారని చెప్పారు. భారత దేశ వైవిధ్యతతను లోతుగా అర్థం చేసుకోవడంతో పాటు ప్రజలతో కలిసిపోగలిగే లక్షణాలు.. క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంతో పాటు మార్పు తీసుకురావడంలో సహాయం చేశాయని పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన నాయకత్వం దేశాన్ని పురోగమించే దిశగా తీసుకెళ్లడంతో పాటు.. అనేక మంది జీవితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు.ఆయన వేసిన పునాదులతో 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని చూస్తామని అభిప్రాయపడ్డారు.

## 144 మంది అభ్యర్థులు డబ్బులు చెల్లింపు

మొదటి పేజీ తరువాయి...

144 మంది అభ్యర్థులు డబ్బులు చెల్లించినట్లు తేల్చింది. ఈ కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ గతవారం మూడో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. పరీక్ష జరగడానికి కొద్ది గంటల ముందే ఝార్ఖండ్‌లోని హజారీబాగ్‌లోని ఒయాసిస్ స్కూల్ నుంచి పంకజ్ కుమార్ అనే వ్యక్తి చేతుల మీదుగా నీట్ ప్రశ్నాపత్రం లీకైనట్లు సీబీఐ గుర్తించింది. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సహకారంతోనే పేపర్ బయటకు వచ్చినట్లు ఛార్జిషీట్‌లో పేర్కొంది. నీట్ పరీక్ష జరిగిన రోజు (మే 5న) ఉదయం 8 గంటలకు ప్రశ్నాపత్రాలు పాఠశాలకు చేరుకున్నాయి. ఆ సమయంలో పరీక్షా కేంద్రానికి కోఆర్డినేటర్‌గా ఉన్న హసనుల్ హక్.. ఐఐటీ జెంషడ్‌పూర్‌కు చెందిన ఓ సివిల్ ఇంజినీర్‌ను ప్రశ్నాపత్రం బాక్సు ఉన్న గదిలోకి పంపించాడు. ప్రత్యేకమైన టూల్‌కిట్ సాయంతో ఆ పెటెను తెరిచాడు. ప్రశ్నాపత్రం మొత్తాన్ని ఫొటో తీసుకున్నాడు. అనంతరం దాన్ని యథావిధిగా పెటెలో పెట్టి మునుపటి మాదిరిగా సీల్ చేశాడు.బయటకు వచ్చిన తర్వాత ఆ క్వశ్చన్ పేపర్‌ను ఓ గెస్ట్‌హౌస్‌లో ఉన్న మరో వ్యక్తికి పంపించాడు. అక్కడున్న తొమ్మిది మంది వైద్య విద్యార్థులు ప్రశ్నాపత్రానికి సమాధానాలు పూర్తిచేశారు. వాటిని వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్యాంగ్ సభ్యులకు పంపించారు. అనంతరం డబ్బులు చెల్లించిన అభ్యర్థులకు వాటిని చేరవేసినట్లు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. ఈ పేపర్ లీకేజీ వ్యవహారం గురించి 298 మంది సాక్షులు, 290 డాక్యుమెంట్లు, 45 మార్గాల్లో లభించిన సమాచారం ఆధారంగా 5500 పేజీల ఛార్జ్‌షీట్‌ను సీబీఐ రూపొందించింది.

# తుదిదశకు మావో తీవ్రవాదం

మొదటి పేజీ తరువాయి...

నిలుస్తోంది. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగిపోయారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని షా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని ఆయన అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. 'పదేళ్లలో 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుచేశాం. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేశాం. గతంలో హింసాత్మక ఘటనలు 16,400కు పైగా జరిగాయి. ప్రస్తుతం ఇలాంటి ఘటనలు 7,700లకు తగ్గాయని వెల్లడించారు. పౌరులు, భద్రతా బలగాల మరణాలు 70 శాతం తగ్గాయి. హింస ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గాయి. హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీసుస్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి తగ్గింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని అమిత్ షా పేర్కొన్నారు.హింస మార్గంలో ఏం సాధించలేమని.. జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హింస మార్గాన్ని వీడే మావోయిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాటిని వినియోగించుకుని ప్రజల్లోకి రావాలని మావోయిస్టుల కు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు. ఈ సమావేశంలో 2023, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజం అంతం, అర్బన్ నక్సల్స్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మావోయిస్టు కార్యకలాపాలను కట్టడి చేయడంతో పాటు పోలీస్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర చాలా బాగా పనిచేశాయని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వికసిత భారత్ సాధించాలంటే గిరిజనులు, ఆదివాసీలు సైతం అందులో భాగస్వామ్యం కావాలన్నారు. ఈనీ ప్రభుత్వ ఫలాలు గిరిజనులు, ఆదివాసీలకు అందకుండా మావోయిస్టులు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా మండిపడ్డారు.




రహదారులు, టవర్లు, చివరకు విద్య, వైద్యం సైతం వీరికి చేరనివ్వడం లేదన్నారు. అయితే గత కొన్నేళ్లుగా మావోయిస్టు సమస్యను ఎదుర్కొనే విషయంలో మోదీ సర్కార్ గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. 2022లో తొలి సారి మావోయిస్టు హింస కారణంగా జరిగిన మరణాల సంఖ్య 100 కంటే తక్కువ నమోదయిందని వివరించారు. అలాగే మావోయిస్టుల ప్రభావిత గిరిజన ఆదివాసీ ప్రాంతాలకు ప్రభుత్వ ఫలాలు, పథకాలు సైతం వేగంగా చేరుతున్నాయని తెలిపారు. మావోయిస్టుల సమస్యను అధిగమించేందుకు బహుముఖ వ్యూహాన్ని సైతం అమలు చేస్తున్నామన్నారు. దీంతో ఈ సమస్యను చాలా సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల పోలీస్ విభాగాలు సైతం చాలా బాగా పని చేస్తున్నాయన్నారు. ఇక ఎన్‌కౌంటర్‌లలో గాయపడిన భద్రత బలగాలను త్వరితగతిన వైద్య చికిత్స అందించేందుకు హెలికాప్టర్ సేవలను వినియోగిస్తున్నామని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో వామపక్ష తీవ్రవాదంపై పైచేయి సాధించామని హోం మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా వివరించారు. ఈ సమీక్షా సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతోపాటు డీజీపీ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అలాగే జార్ఖండ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మరోవైపు భవిష్యత్తులో వామపక్ష తీవ్రవాదం దేశానికి ముప్పుగా పరిణమిస్తుందని కేంద్రంలోని మోదీ సర్కార్ భావిస్తుంది. ఆ క్రమంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుక చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో దశాబ్దాల క్రితం నేపాల్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు పశుపతి టూ తిరుపతి కారిడార్ ఏర్పాటు చేసేందుకు మావోయిస్టులు ఉపక్రమించారు. అయితే దీనిని సైతం మోదీ సర్కార్ ధ్వంసం చేసిన విషయాన్ని ఇటీవల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు మావోయిస్టులు వార్షికోత్సవాలు జరపాలంటూ కేడర్‌కు పిలుపు నిచ్చింది. అలాంటి వేళ.. ఛత్తీస్‌గఢ్‌లో శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 35 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ముమ్మర చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రాల్లోక్రి వెళ్లకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకున్నాయి. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. ఇక దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదు

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. జీహెచ్‌ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్‌లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ÷ర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్‌లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ హామీల్లో పేదల సంక్షేమం ఉందని మర్చిపోవద్దని చెప్పారు. సెక్రటేరియట్‌తో పాటు బాపు ఘాట్ ఇలా మరెన్నో ప్రముఖ కట్టడాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర పరిపాలన విభాగం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పుడు లేని ఇబ్బంది పేదల ఇండ్లు ఉంటే ఇబ్బంది ఏమిటని అని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము మద్దతు ఇస్తామని, కానీ పేదలు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. ప్రధాని మోడీ పాలనలో ముస్లిం మైనార్టీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఆయన ప్రసంగాలు వినే ఉద్దేశం లేకనే తాను పార్లమెంటుకు వెళ్లలేదని చెప్పారు. గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక్క ముస్లిం ఎంపీ లేరని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కనుసన్నల్లో నడుస్తుందని అన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా ట్రిబుల్ తలాక్, సీఏఏ లాంటి చట్టాలు తెచ్చారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు విషయంలో బీజేపీ అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. మహారాష్ట్ర, కశ్మీర్, హర్యానాలో ఆ పార్టీ ఓటమి ఖాయమన్నారు.

# పాదయాత్ర హామీలను అమలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

జిల్లాల పరిధిలోని 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 232 మండలాలు/ మునిసిపాలిటీలు, 2,028 గ్రామాల మీదుగా యాత్ర సాగించారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాల్లేక నిరాశా, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు.. ఇంటి నుంచి బయటకు వెళ్తే క్షేమంగా తిరిగి వస్తామనే గ్యారెంటీ లేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు మరోవైపు.. అడ్డగోలు ధరల బాదుడుతో బతుకు భారంగా మారిన జనసామాన్యం ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశానిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు తానున్నాను అని నారా లోకేష్ ధైర్యం ఇచ్చారు. మొత్తంగా లోకేష్ 70 బహిరంగసభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, ఎనిమిది రచ్చబండలు నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి 4,353 వినతిపత్రాలు అందుకున్నారు. వివిధ సామాజికవర్గాలు, వృత్తులవారు నేరుగా లోకేశ్‌ను కలుసుకుని కష్టాలు చెప్పుకున్నారు. సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మంది ప్రజలతో నారా లోకేష్ మమేకమయ్యారు. సెల్ఫీ చాలెంజ్ పేరుతో టీడీపీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటి విజయగాథలు.. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపించడం.. అదే సమయంలో టీడీపీ ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగారు. వినూత్న రీతిలో కేడర్‌కు, ప్రజలకు దగ్గరయ్యేందుకు చేపట్టిన 'సెల్ఫీ విత్ లోకేశ్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో 3.5 లక్షల మందికిపైగా అభిమానులతో లోకేశ్ సెల్ఫీలు, ఫొటోలు దిగారు. యువ నేతతో సెల్ఫీలు, ఫొటోలు దిగిన వారికి వాటిని స్కానింగ్ చేయించి, ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా వారి ఫోన్లకే చేరేలా ఏర్పాటుచేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి, ఎప్పటికప్పుడు ఫొటోలను అప్‌లోడ్ చేశారు. పాదయాత్ర వెంబడి తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగానికి లోకేశ్ 600కు పైగా లేఖలు రాశారు. పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తయిన ప్రతిచోటా ఒక శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తూ.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.

# ఇంద్రకీలాద్రిపై వైశంగా శరన్నవరాత్రి

విజయవాడ, హైదరాబాద్ అక్టోబర్ 7 (నిఘా న్యూస్): ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు మహాచండీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణకు మహాలక్ష్మీ, మహాకాళీ, మహా సరస్వతి త్రిశక్తి స్వరూపిణిగా శ్రీ మహాచండీ అమ్మవారు ఉద్భవించారు. శ్రీ చండీ అమ్మవారిలో అనేక మంది దేవతలు కొలువై ఉన్నారు. శ్రీ మహాచండీ అనుగ్రహంతో విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారడంతో పాటు ఏ కోరికలతో ప్రార్థిస్తామో అవన్నీ సత్వరమే లభిస్తాయనేది భక్తజనుల నమ్మకం. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# రైతుల పట్ల మా చిత్తశుద్ధి ఏమిటో నిరూపించాం

హైదరాబాద్ అక్టోబర్ 7 (నిఘా న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ..సిఎం రేవంత్ రెడ్డి వివరణాత్మక లేఖను రాసారు. 9 నెలలుగా తెలంగాణలో అమలు చేసిన పథకాలు, ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. గత కొన్ని రోజులుగా తెలంగాణతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను టార్గెట్ చేసుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతున్నారు. అధికారంలోకి రావడానికి అనేక ఉచిత హామీలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోతుందని విమర్శలు చేస్తున్నారు. జమ్ముకశ్మీర్, హర్యానా ఎన్నికల ప్రచారంలో విమర్శలు చేస్తూ వచ్చారు. తాజాగా మహారాష్ట్రలో కూడా ఇదే విధమైన విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉండటంతో ప్రధానమంత్రి చేస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన పనులను వివరిస్తూ లేఖ రాశారు. కాంగ్రెస్ గ్యారెంటీలు అంటే గోల్డెన్ గ్యారెంటీలుగా ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రధానికి వివరించారు. ఆ వివరాలను ఎక్స్ సోషల్ మీడియా అకౌంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్టు చేశారు. ల్గ÷తులను కాంగ్రెస్ పార్టీ హామీల పేరుతో నిలువునా మోసం చేసిందన్న ప్రధానమంత్రి విమర్శలను రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఇచ్చిన మాట ప్రకారం 22,22,067 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్టు వివరించారు. రైతుల ఖాతాల్లో 17,869.22 కోట్లు రూపాయలు వేసినట్టు గుర్తు చేశారు. 2 లక్షల రూపాయల కంటే ఎక్కువ రుణం ఉన్న వారిని కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్టు వెల్లడించారు. వారి త్వరలోనే రుణమాఫీ చేయబోతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో హామీ అమలు చేస్తూ వస్తున్నామని వివరించారు. రుణమాఫీ విషయంలో కూడా కట్టుబడి మొదటి విడత రుణమాఫీని జులై 18న చేసినట్టు పేర్కొన్నారు. మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో 6034.97కోట్ల రూపాయలను వేశామని తెలిపారు. రెండో విడత కింద 6190.01 కోట్లు జమ చేశామని వివరించారు. ఆగస్టు 15న మూడో విడత 5644.24 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. అంకిత భావంతో వాళ్లకు ఇచ్చిన ప్రతి మాట అమలు చేస్తున్నామని తెలిపారు. వారిపై అప్పుల ఒత్తిడి లేకుండా చేయడమే ధ్యేయంగా పాలసీలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మీ సహాయ సహకారాలు కావాలని ప్రధానమంత్రికి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇద్దరం కలిసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే ప్రయత్నాలు చేద్దామని పిలుపునిచ్చారు. తాము రైతులకు ఏం చేశామో అన్నీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. అవే తమ చిత్తశుద్ధిని తెలియజేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్రలో శనివారం జరిగిన ఒక బహిరంగ సభలో మీరు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, దాని అమలు కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారని అన్నారు. మీ ప్రకటన నాకు చాలా బాధ కలిగించింది. అది వాస్తవ విరుద్ధంగా ఉంది. మీకు పూర్తి నిజాలను గణాంకాలు సహా వివరిస్తున్నానను అని వెల్లడించారు. రైతులపై ఆర్థిక భారం తగ్గించి, అప్పుల ఒత్తిడి లేకుండా వారు రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలలో కీలక భూమిక పోషించేందుకు దోహదపడుతుందని నమ్ముతున్నాను. రూ.రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులు అదనపు మొత్తాన్ని చెల్లిస్తే రూ.2 లక్షలను ప్రభుత్వం జమ చేస్తుంది. కష్టజీవులైన రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిర్ణీత కాలపరిమితితో పూర్తి చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లను కేటాయించింది. అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ చేసేందుకు రూ.31 వేల కోట్లు వెచ్చించేందుకు సిద్ధమయింది. రైతుల సంక్షేమానికే మా ప్రాధాన్యం. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ఇద్దరం కలిసి అడుగులు వేద్దాం. రుణమాఫీకి సంబంధించిన అధికారిక సమాచారం మా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంది. మా పారదర్శకతను తెలియజేసేందుకు ఈ వివరాలు మీకు పంపుతున్నాను. రైతుల అభ్యున్నతికి మేం చేస్తున్న ప్రయత్నాలు మా చిత్తశుద్ధిని చాటు తున్నాయని బలంగా నమ్ముతున్నాను. వ్యవసాయ రంగానికి ప్రాధాన్య మివ్వడంలో మా కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు మీ సహకారం, మార్గదర్శకత్వం కావాలని ప్రధాని మోదీకి రాసిన లేఖలో రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# వరద పరిహారం రూ.11,713 కోట్లు ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి...

విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ఆ నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవని ముఖ్యమంత్రి తెలిపారు. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఎస్‌డీఆర్ఎఫ్ మొదటి, రెండో విడతల కింద రాష్ట్రానికి రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను గతంలో ఎస్‌డీఆర్ఎఫ్ పనులకు సంబంధించిన నిధులు ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

### ఆ మూడు జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో కొనసాగించాలి

వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో తిరిగి చేర్చాలని అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లతో తెలంగాణకు సరిహద్దు ఉండటంతో రాష్ట్ర భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హెూం శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

1,065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. తెలంగాణ సరిహద్దుల్లోని ములుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహ ముత్తారం, కాటారం వంటి పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీస్ శాఖ కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఈ రకమైన శిక్షణకు అదనపు బడ్జెట్ రూ.25.59 కోట్లు అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా పోలీసు దళాలను తీర్చిదిద్దే పనులకు ఉద్దేశించిన ప్రత్యేక మౌలికవసతుల పథకం (ఎస్‌ఐఎస్)కు తెలంగాణకు కేవలం రూ.6.70 కోట్లు మాత్రమే విడుదల చేశారని, అవి ఏమాత్రం సరిపోవని అదనంగా రూ.23.56 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. పునర్విభజన సమస్యలపై : పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్విభన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ పదిలోని సంస్థల వివాదం (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా పేర్కొని ఆస్తులు, సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, వాటిలో రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర మంత్రి షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

### ఐపీఎస్‌ల సంఖ్యను పెంచాలని అమిత్‌షాకు సీఎం విజ్ఞప్తి

తెలంగాణ రాష్ట్రానికి అదనంగా 29 అదనపు ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని కేంద్ర మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో తెలంగాణకు కేవలం 76 మంది ఐపీఎస్ అధికారులను మాత్రమే కేటాయించారని తెలిపారు. ఐపీఎస్ క్యాడర్‌పై రివ్యూ వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు.



ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం ప్రకాశరావు గత కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతున్నాడు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు యద్దనపూడి మధు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బండారు వెంకటేశ్వరరావు ప్రకాశ రావును సోమవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను కుటుంబ సభ్యులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

*-పామర్రు, సెప్టెంబర్ 7 (నిఘా న్యూస్):*

## దుర్గ మాత సేవలో మార్కెట్ కమిటీ చైర్మన్

### సన్మానించిన తొగుట వీర క్షత్రియ సంఘం నాయకులు



**పెబ్బేరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ కేంద్రంలో నవరాత్రులలో భాగంగా శ్రీ చౌడేశ్వరి అమ్మ దేవాలయం వద్ద తొగుట వీర క్షత్రియ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో సోమవారం పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పాల్గొని అమ్మ వారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా తొగుట వీర క్షత్రియ సంఘం వారు ప్రమోదిని రెడ్డి పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి లను సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి, మిద్దె శ్రీకాంత్, తొగుట వీర క్షత్రియ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో ప్రజావాణికి 60 ఫిర్యాదులు



**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి



**సిద్దిపేట, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** సమీకృత సిద్దిపేట జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 22 దరఖాస్తులు వచ్చినాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులుతో పరిశీలించి, వీలైనంత త్వరగా మీకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మీ లాంటి వారి సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఇక్కడ మీరు ఎదుర్కొంటున్న సమస్యలకు, పరిష్కరించుకొవడానికి అర్జిదారులకు ప్రత్యేక వేదికను చేపట్టిందని అన్నారు. ఈ వేదికలో మీకు ఉన్న సమస్యలపై అర్జీలు పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




నారాయణపేట జిల్లా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు కు నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వచ్చిన కె.మేను శ్రీ సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ను పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

*-నారాయణపేట, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):*

100 రోజుల్లో..

# కూటమి సాధించింది ఏమీ లేదు

### ధరలు నియంత్రణలో ప్రభుత్వం విఫలం

### సీపీఐ జిల్లా నాయకులు బలగ శ్రీరామ్మూర్తి



**శ్రీకాకుళం, అక్టోబరు 7 (నిఘా న్యూస్):** నిత్యావసర సరుకులు ధరలు నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని సీపీఐ జిల్లా నాయకులు బలగ శ్రీరామ్మూర్తి ఆరోపించారు.సోమవారం శ్రీకాకుళం ఏడు కూడలి సమీపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఎన్నికల ముందు పేద,మధ్యతరగతి ప్రజల ఓట్లు కోసం కూటమి ప్రభుత్వం పూర్ టూ రిచ్ అంటూ ఆర్భాటంగా ప్రచారం చేశారని అన్నారు.ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటినా ఎటువంటి మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పూర్ టూ రిచ్ అంటే పేదవాడు దానికునిగా మారడం అని,కానీ పేదలు పెరిగిన నిత్యావసర సరుకులు ధరలకు అనుగుణంగా ఆదాయం పెరగక పోవడం వలన మరింత దీన పరిస్థితికి మారుతున్నారని అన్నారు.2014 నుండి 2019 బాబు పాలనలో ఏమి జరిగిందో ప్రజలు మరువలేదని గుర్తు చేశారు.విద్యుత్ రేట్లు పెంచమని హామీ ఇచ్చి మరలా డిస్కంల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం మోపుటకు సిద్ధపడుతుందని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ భారాలు తగ్గించమని పోరాడుతున్న ఉద్యమకారులపై కాల్పులు జరిపి ప్రాణాలు బలిగొన్న భాషీర్బాగ్ సంఘటన ప్రజలు మరువలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ధరలు నియంత్రణకు స్థిరీకరణ నిధి కేటాయించి,ప్రభుత్వమే పెరిగిన ధరలు బరించి పేద,మధ్య తరగతి,సామాన్య ప్రజలపై భారం పడకుండా రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పంచిరెడ్డి అప్పారావు, ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చుక్క రాము,మహిళా సమాఖ్య నాయకురాలు సతివాడ నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

# మీకోసంలో ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్

- ప్రజా పిర్యాదులను స్వీకరించుటకు అధికారుల హాజరు తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** జిల్లా అధికారులు హాజరు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికను సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అర్జీ దారులు నుండి కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అర్జీలు స్వీకరించారు.ఇంత వరకు అర్జీలు పరిష్కరించలేని అర్జీలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.పంచాయతీ రాజ్, పౌర సరఫరాలు, తదితర శాఖల్లో పెండింగ్ లో ఉన్న అర్జీలపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విభిన్న ప్రతిభా వంతులు, తదితర శాఖలకు సంబంధించి ఆయన అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లు స్వీకరించారు.129 ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయండి

### జిల్లా కలెక్టర్ కు అకాల వర్షంతో నష్టపోయిన బాధిత రైతుల వినతి




**నందికొట్కూరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో గత శనివారం కురిసిన అకాల భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి, తడిచిపోయిన ధాన్యపు గింజలను కొనుగోలు చేసి ఆదుకోవాలని సోమవారం నంద్యాల కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో శనివారం తెల్లవారుజామున కురిసినటువంటి అకాల భారీ వర్షం వల్ల మొక్కజొన్న పంట వేసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, పాములపాడు మండలంలోని వేంపెంట గ్రామానికి చెందిన రైతులు దాదాపు 300 ఎకరాల ఆరబెట్టిన మొక్కజొన్న దాన్యం నీటిలో తడిచిపోయి, కొట్టుకపోవడం జరిగింది. అదేవిధంగా జూపాడు బంగ్లా, కొత్తపల్లి, మిడుతూరు, పగిడ్యాల, నందికొట్కూరు మండలాలలో రైతులు నష్టపోవడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, వర్షంలో తడిచినటువంటి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా కోరామని కాకరవాడ చిన్న వెంకటస్వామి చెప్పారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ రెడ్డి, ఈశ్వరయ్య, రఘునాథ్ రెడ్డి, శీలం నాగరాజు, భగవాన్ చౌదరి, జి. నాగిరెడ్డి, గుర్రప్ప, భాస్కర్, శివకుమార్, శేఖర్ తదితర బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.

# ఏ ఆదరణ లేని మహిళలకు.. ప్రతీ నెల ఉచిత బియ్యం

### విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల



**గోకవరం, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** ఆకలి బాధతో పేదవారు ఎవరు కూడా బాధ పడకూడదనే సంకల్పంతో ఉచిత బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా గోకవరంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన పలువురు నిరుపేదలు, భర్తను కోల్పోయి ఏ ఆదరణ లేని మహిళ కుటుంబాలకు ప్రతి నెల 25 కేజీల బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. గత కొంత కాలంగా ప్రతి నెల దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి వీర్లంక పల్లి గ్రామంలోని వల్లభశెట్టి రమేష్, స్థానిక న్యూ అంబేద్కర్ కాలనీ లోని మందపాటి మణిరత్నం, అచ్చియ పేటకు చెందిన పడాల వెంకన్న, కోర్పు శ్రీను, దార్ల భారతి, మృతి చెందిన పలువురు కుటుంబాలకు కంబాల శ్రీనివాసరావు సిబ్బంది 25 కేజీల బియ్యం బస్తాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, పాల్గొన్నారు.

# వేములవాడలో... కరెంటు లేక ఎండుతున్న పంట పొలాలు



**వేములవాడ, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించనట్టు తయారయింది రైతుల గోడు. వరుణ దేవుడు కరుణించి పుష్కలంగా వానలు పడి చెరువులు బావులు నిండిన కరెంటు సరఫరా లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయి. సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు పాలకవర్గం నిర్లక్ష్యం చేయడంతో రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. వివరాల్లోకి వెళ్తే వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో చేతికి వచ్చే వరి పొలాలు గత ఆరు నెలలుగా ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం వల్ల కరెంటు సప్లై సరిగా లేక బావుల మోటర్లు కాలిపోయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తమ పంట పొలాలు బతకాలంటే వెంటనే ట్రాన్స్ఫార్మర్ లను రిపేర్ చేసి. లేదా కొత్తవి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వీటి విషయం పై సెస్ అధికారులతో పాటు పాలకవర్గాన్ని పలుమార్లు విన్నవించినప్పటికీ పెడచెవిన పెడుతున్నారని పలువురు రైతులు విమర్శలు చేస్తున్నారు. బావిలో నీళ్లు ఉన్నప్పటికీ వాటిని సకాలంలో పంటలు అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించకుంటే రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేయాల్సి ఉంటుందని రైతుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బావిలో నీళ్లు ఉన్నప్పటికీ వాటిని సకాలంలో పంటలు అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించకుంటే రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేయాల్సి ఉంటుందని రైతుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు




**ఉప్పల్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అలాగే ఉప్పల్ ఎన్ జి ఆర్ ఐ వద్ద గల ఆంజనేయ స్వామి దేవాలయంలో యజ్ఞం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీతను ఘనంగా సత్కరించారు.

## దామలచెరువు ఈఓ గా యుగంధర్



**చంద్రగిరి, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** పాకాల మండలం దామలచెరువు పంచాయతీ ఈ.ఓ గా యుగంధర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.జనసేన,టిడిపి పార్టీ నేతలు కలసి ఈ.ఓకి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ ఓ మాట్లాడుతూ దామలచెరువు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని,నా దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దామలచెరువు సర్పంచ్, జనసేన, టీడీపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజ రాజేశ్వరి దేవిగా అమ్మవారి దర్శనం



**పెబ్బేరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అయిదో రోజు పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు.సకల భువన బ్రహ్మాండాలకు రాజరాజేశ్వరీ దేవి ఆరాధ్య దేవత. మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలో పూజలందుకుంటుంది. ఆలయంలో ఆలయ అర్చకులు కిట్టు స్వామి అమ్మవారి అలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటి సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో కార్పోరేటర్ దంపతుల పూజలు



**ఉప్పల్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఉప్పల్ లోని పోచమ్మ ఆలయంలో కార్పొరేటర్ మందముళ్ళ రజిత రెడ్డి దంపతులు పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి సోమవారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు కార్పొరేటర్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈగ ఆంజనేయులు, లింగంపల్లి రామకృష్ణ గడ్డం యాదగిరి ఆగం రెడ్డి ,సోమ్ జంగయ్య ,భాస్కర్ ,ఏర నర్సింహా రాఘవేందర్ హనుమంత్ అలుగుల అనిల్ ఆల్వాల్ భాస్కర్ జనగాం రామకృష్ణ మంద సుమన్ రెడ్డి మణి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా ఎజేఆర్ ఫౌండేషన్ సేవలు





**వలిగొండ, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో గ్రామంలోని తొమ్మిది మంది వృద్ధులకు ప్రతి నెల 25 కేజీల బియ్యం నెలకు సరిపడా కిరాణం సామాగ్రిని గత సంవత్సర కాలంగా ఏజేఆర్ ఫౌండేషన్ సహకారంతో అందజేస్తున్నారు. గంగదారి బిక్షపతి, ఎరుకలి ఎల్లమ్మ, బండారి మీనమ్మ, గంగాధరి ఇస్తారి, దుబ్బ పాపమ్మ, గంగాధరి నర్సమ్మ, రేపాక కమలమ్మ, పాల్వంచ మల్లమ్మ, దొడ్డి నరసమ్మ తదితర వృద్ధులకు ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కండ్లకోయ లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

### హాజరైన ఈటల రాజేందర్



**మేడ్చల్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కండ్లకోయ లో స్థానిక కౌన్సిలర్ సముద్రాల హంసరాణి ఆధ్వర్యములో ఎర్ర పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరైనారు. ఆలయ నిర్వాహకులు వారిని పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమములో ఉప్పల్ మాజీ శాసన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి, కౌన్సిలర్ దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్, సీఎంఆర్ హాస్పిటల్ చైర్మన్ గోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పి.విక్రం రెడ్డి,నాయకులు అమరం మోహన్ రెడ్డి, కండ్లకోయ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## నిబంధనలు ఉల్లంఘించి డిజె సౌండ్

### కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు



**ఉప్పల్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగం నిషేధం ఉన్నప్పటికిని ఉల్లంఘించి డీజే సిస్టమ్ ను వినియోగించిన ఓ ఆర్గనైజింగ్ సంస్థ ప్రతినిధులపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 6వ తేదీ ఆదివారం రాత్రి ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో త్రివే ఈవెంట్స్ ప్రతినిధులు దిలీప్ కుమార్, జి యఎస్, పి. శివశంకర్ లు దాండియా కార్యక్రమంలో డీజే ను వినియోగించారు. అత్యధిక సౌండ్ రావడంతో వారిపై ఫిర్యాదు అందింది. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై బీఎన్ఎస్ 223, 280, 292, 293, 324 బీఎన్ఎస్ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు నమోదు చేసి డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్ లను సీజ్ చేశారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మొద్దుంపూర్ గ్రామంలో నెట్వర్క్ ఇబ్బందులు



**నారాయణపేట, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** నారా యణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని మొద్దుం పూర్ గ్రామంలోని సెల్ ఫోన్ నెట్వర్క్ సరిగ్గా రాకపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు జె అశోక్ ఆంజనేయులు శ్రీనివాసులు తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నుంచి ఇతర రాష్ట్రాలకు బతుకు దెరువు కోసం సుమారు 150 మంది ఇతర రాష్ట్రాలు ఉంటున్నారు ఇంటి సమాచారం ఫోన్ ద్వారా తెలుసుకుందామంటే గ్రామంలో నెట్వర్కు ఇబ్బందులు ఉన్నాయి తమ గ్రామంలో జీవో ఎయిర్టెల్ మొబైల్ వినియోగదారులు ఉన్నారు. మొబైల్ కంపెనీ వారు తమ గ్రామంలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలతో పాటు జె. అశోక్ ఎయిర్టెల్ మొబైల్ కంపెనీ యజమానులకు విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా దసరా ఉత్సవాలు



**వేములవాడల, ఆక్టోబర్ 7 (నిఘా న్యూస్):** దక్షిణ కాశి వేములవాడలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం అమ్మవారు స్కందమాత అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఐదవ రోజు నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారికి అలయపండితులు ప్రత్యేక పూజలు చేసారు ,ఆదిపరాశక్తి అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్నారు భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పట్లు చేశారు.

# ముగిసిన అంతర్ జిల్లాల షూటింగ్ బాల్ పోటీలు

- బాలుర విజేత అన్నమయ్య జిల్లా
- బాలికల విజేత నెల్లూరు జిల్లా
- బహుమతుల ప్రదానం చేసిన జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ గిడ్డయ్య








**కర్నూలు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** గత రెండు రోజులుగా బెలగల్ పట్టణంలోని అంబేద్కర్ గురుకుల బాలుల క్రీడా మైదానంలో జరుగుతున్న ఏడవ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీల ముగింపు కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ హాజరయ్యారు. పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. బహుమతి ప్రధానోత్సవం అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గెలుపు ఓటమి లను సమానంగా తీసుకోవాలని చదువుతోపాటు క్రీడలు కూడా సమానంగా అలవర్చుకోవాలని తెలిపారు. షూటింగ్ బాల్ క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ జిల్లాలో రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు రాష్ట్రంలోని 18 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరవడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి లోటు పాటలు లేకుండా పోటీల నిర్వహించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాఘవేంద్రకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. బాలుర విభాగంలో విజేతగా అన్నమయ్య జిల్లా, ద్వితీయ స్థానంలో పల్నాడు జిల్లా, తృతీయ స్థానంలో ఎన్టీఆర్ జిల్లా సరిపెట్టుకోగా బాలికల విభాగంలో విజేతగా నెల్లూరు జిల్లా, ద్వితీయ స్థానంలో అన్నమయ్య జిల్లా, తృతీయ స్థానంలో అనంతపూర్ నిలిచాయి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మెంబర్ చంద్రశేఖర్ పోటీల నిర్వాహకుడు నాగరాజ్ , కోశాధికారి విజయ్ కుమార్, టోర్నమెంట్ డైరెక్టర్ ఉదయ్ కిరణ్, వివిధ జిల్లాల కార్యదర్శులు పరమేశ్వర రెడ్డి, అమరేంద్ర, నాగరాజుతో పాటు న్యాయ నిర్ణయితలు దేవేంద్ర, మల్లికార్జున, హనీత్, ఖమర్ భాష, మురళి లతోపాటు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేంద్ర, ప్రభాకర్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్



**జగ్గంపేట, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్దగల పార్టీ కార్యాలయంలో ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్. సోమవారం జగ్గంపేట మండలం సీతానగరం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సభ్యుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి సుధీర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదలకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఈ సోమవారం సీతానగరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరం కలిసి ఈ అన్న క్యాంటీన్ కు సహాయం అందించి పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ తెలుగుదేశం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి జిల్లా పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ ప్రభుత్వ సంస్థ మదర్ డైరీ చైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసి, పదవి బాధ్యతలు చేపడుతున్న శుభ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి కలిసి పూల బొకే అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

-మేడిపల్లి, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):

# ఉప్పల్లో ట్రాఫిక్ నియంత్రణపై సమీక్ష



**ఉప్పల్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్ లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకునేందుకు హెచ్ఎండిఏ హెచ్ యు ఎన్ టి ఏ టి జి ఆర్ టి సి మున్సిపల్ అధికారులతో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటేల్ పర్యటించారు. ఉప్పల్ రింగ్ రోడ్డులో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి స్వయంగా పరిశీలించారు. ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యక్షంగా పర్యవేక్షించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉప్పల్ రింగ్ రోడ్ లో ట్రాఫిక్ అవాంతరాలను నివారించడానికి అన్ని శాఖల అధికారులు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పటేల్ హెచ్ఎండిఏ జీవన్ బాబు, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఈఈ హరిలాల్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి విజయలక్ష్మి, ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సురేష్, డి.ఈ.ఈ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అయిలాపూర్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కోరుట్ల, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-2006 పదవ వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు అందరు కలిసి 18 సంవత్సరాల తరువాత మళ్ళీ కలుసుకోవడం జరిగింది.స్కూల్లో జరిగిన అలనాటి రోజులను గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో ముచ్చటించుకున్నారు, ముఖ్య అతిధులుగా ఉపాధ్యాయులు, అంజిరెడ్డి లక్ష్మి నర్సయ్య భూమాచారి, నాగేశ్వర్, చాంద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ మారణ హెూమంపై ఉప్పల్ లో నిరసన




**ఉప్పల్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** కాజా లో ఇజ్రాయిల్ మరణకాండక పాల్పడి అక్టోబర్ 7వ తేదీ నాటికి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన దినం పాటించాలని, కేంద్ర వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా సోమవారం ఉప్పల్ రింగ్ రోడ్ లో ఉప్పల్ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసనలో ఉప్పల్ సర్కిల్ సిపిఎం పార్టీ కార్యదర్శి జె వెంకన్న, పార్టీ నాయకులు పద్మ, కె ఊర్మిళ, బాలరాజు, అంజయ్య, స్వరూప, మురళీమోహన్, రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందని, ఉద్దేశ పూర్వకంగానే పాఠశాలలు, ఆస్పత్రులను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడిందని ఆరోపించారు. ఈ అత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41 వేల మంది పాలస్తినియన్లు, వీరిలో ఎక్కువమంది మహిళలు చిన్నపిల్లలు సమిదలయ్యారని, వీరే కాకుండా భవనాలు పాఠశాలలు కింద మరో 10 వేల మంది మరణించారు. ఇజ్రాయిల్ పౌరులు హత్యలు, హత్యాచారాలు, దాడులు, కిడ్నాప్లవంటి అత్యంత హింసాత్మకైన చర్యలకు పాల్పడ్డారు. అంతర్జాతీయ న్యాయస్థానం దాడులు ఆపాలని కోరినప్పటికీ ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టింది. ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు.

## డ్రాగన్ ఫ్రూట్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

### చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** డ్రాగన్ ఫ్రూట్ రైతుల సమస్యల పరిష్కారానికి తప్పకుండా తన వంతు కృషి చేస్తానని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ రైతుల సమాఖ్య అధ్యక్షులు,జాతీయ హార్టికల్చర్ బోర్డు మెంబర్ వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో సోమవారం బాటసింగారంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని డ్రాగన్ ఫ్రూట్ రైతులు ఘనంగా సన్మానించారు.

# దేవాలయాల వద్ద పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత

### అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత



**అంబర్ పేట్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలని పురస్కరించుకొని జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ పరిధిలోని అమ్మవారి దేవాలయాల వద్ద పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత ఆదేశాలతో పారిశుధ్య కార్మికులు దేవాలయాల వద్ద చెత్త ను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎస్ఎఫ్ఏ లు దేవాలయాల వద్ద అందుబాటులో ఉంటూ పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎస్ఎఫ్ఏ హరినాథ్ ఆధ్వర్యంలో అంబర్ పేట మహంకాళి దేవాలయం వద్ద కార్మికులు పారిశుద్ధ్య పనులను చేపడుతున్నారు. అదేవిధంగా పటేల్ నగర్, జస్వాల్ గార్డెన్, ప్రేమ్ నగర్, చెన్నారెడ్డి నగర్,బాగ్ అంబర్ పేట్,దుర్గా నగర్, గోల్నాక, తిలక్ నగర్, నల్లకుంట, కాచిగూడ, బర్కత్ పుర తదితర ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాల వద్ద పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరుగుతున్నాయి. అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత పారిశుద్ధ్య పనులను పరివేక్షించారు.




పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో తొమ్మిది దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమములో మేయర్ అమర్ సింగ్, కమీషనర్ త్రిల్లేశ్వర్ రావు, డిప్యూటి ఇంజనీర్ జి.సాయి నాథ్ గౌడ్, టౌన్ ప్లానింగ్ అధికారి సుఖన్య పాల్గొన్నారు.

-మేడిపల్లి, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):

## ఇల్లందులో వాహన తనిఖీలు



**ఇల్లందు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు పట్టణంలోని గోవింద్ సెంటర్లో డీఎస్పీ చంద్రభాను సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు నాగుల్ మీరా, సూర్యం ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. నిబంధనలు పాటించని 34 ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించడంతోపాటు జరిమానా విధించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనదారులకు నెంబర్ ప్లేట్ సిద్ధం చేసుకుని వస్తేనే వాహనం ఇస్తామని అట్టి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ కొత్త చట్టాలపై ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు.

## పిఎంసి పరిధిలో అంబేద్కర్ విగ్రహం నెలకొల్పాలి




**మేడిపల్లి, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు చింతల నరసింహారెడ్డి, సుక్క జహేందర్, బొటుమంచి సునీల్, యస్.సంతోష్ గౌడ్ కలసి ప్రజావాణిలో కమిషనర్ త్రిలేశ్వర్ రావుకు వినతి పత్రం అందజేశారు. అలాగే మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## సభ్యత్వ నమోదుపై కార్యాచరణ



**వరంగల్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ, జిల్లా పదాధికారులు, సభ్యత్వం నమోదు ప్రముఖ్ లతో కలిసి సభ్యత్వ నమోదుల కార్యక్రమంపై హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి. ఇప్పటివరకు జరిగిన సభ్యత్వాలు, జిల్లాలో జరగాల్సిన సభ్యత్వ నమోదుపై కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, సభ్యత్వ జిల్లా ప్రముఖ్ కుసుమ సతీష్ విశేష్ సంపర్క్ అభియాన్ ప్రముఖ్ రత్నం సతీష్ షా, సంయుక్త మోర్చాల ఇంచార్జీ వన్నాల వెంకటరమణ, సహ ప్రముఖ్ కాసు శిల్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరీశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** విద్యార్థి దశ ప్రతి ఒక్కరికీ కీలకమైనదని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని, ఈ దశలో తీసికొనే నిర్ణయాలే ఉన్నత స్థితికి చేరుస్తాయన్నారు. ప్రతి విద్యార్థిని అంకితభావం, క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ హరి నారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాలతో కూడిన విద్య అభ్యసించాలని సూచించారు. కళాశాలలో వున్న అధునాతన సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపాల్ శారదా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామమోహన్, హెచ్ఓడిలు గంగా భవానీ, నరేష్, గౌరీ శంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు

### గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**తూప్రాన్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఐ వి ఎఫ్ సేవ కార్యక్రమాలు ప్రజాదరణ పొందుతున్నాయని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి తెలిపారు. తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి తూప్రాన్ మున్సిపల్ 16వ వార్డ్ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా ఆధ్వర్యంలో 90 మంది గ్రామ పంచాయతీ సిబ్బంది సఫాయి కార్మికులకు దుస్తులను పంపిణీ చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఐ వి ఎఫ్ ఇప్పటికే అమావాస్య అన్నదాన కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని పేద ఆర్యవైశ్య వధూవరులకు పెళ్లిళ్లు పుస్తెమట్టల ఇస్తున్నారని అనేక సంఘ సేవ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు.




మున్సిపల్ సిబ్బందికి సఫాయి కార్మికులకు నారాయణ గుప్తా బట్టలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మున్సిపల్ సిబ్బందికి దసరా కానుకగా మహిళలకు చీరలను పురుషులకు ప్యాంటు, అంగి బట్టలు పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో హైవే జిల్లా అధ్యక్షులు ఉప్పల నరసింహులు ఉపాధ్యక్షులు కంటాల రాజేశ్వర్ గుప్తా తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ గుప్తా కోశాధికారి మాలే సంతోష్ కుమార్ గుప్తా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గబ్బుల సంతోష కొడుపాక నీలిమ దేవత రాజుల గుప్తా శ్రీనివాస్ కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా మున్సిపల్ మేనేజర్ రఘువరన్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు అనిల్ ఉమార్, సత్యనారాయణ శ్రీకాంత్, అజార్ సమీర్, నర్సింగ్ బబ్లు, తూప్రాన్ పుర ప్రముఖులు పట్టణ ప్రజలు మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ బహదూర్ గౌర్ సేవలు ప్రశంసనీయం

**ఖమ్మం, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** రాజ్యసభ సభ్యులుగా,ట్రేడ్ యూనియన్ నాయకులుగా రాజా బహదూర్ గౌర్ అందించిన సేవలు ప్రశంసనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు.కామ్రేడ్స్ అసోసియేషన్ సభ్యులుగా, సిపిఐ నాయకులుగా, సాయుధ పోరాట యోధునిగా గౌర్ చరిత్ర అజరామరమని ప్రసాద్ తెలిపారు.రాజా బహదూర్ గౌర్ 13వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలాన్ని అలవర్చుకున్న గౌర్ సోషలిస్టు విప్లవంతో ప్రభావితుడయ్యాడని, మగ్దూం మోహినుద్దీన్ తో కలిసి హైదరాబాద్ కామ్రేడ్ అసోసియేషన్ లో కీలక భూమిక పోషించారని ప్రసాద్ తెలిపారు. గౌర్ ఆశయ సాధన కోసం ప్రజా ఉద్యమ నిర్మాణమే ఆయనకు సరైన నివాళి అని ప్రసాద్ తెలిపారు. నివాళు లర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,



రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్ కె.జానిమియా,జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి,తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ పగడాల మల్లేష్ గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యరమలకు నివాళులర్పించిన ఎంపీ

**తల్లాడ, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల వెంకటేశ్వర రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. మంగళవారం ఆయన దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, నీటిపారుదల శాఖ చైర్మన్ కాంగ్రెస్ మువ్వా విజయ్ బాబు,పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు,తల్లాడ ఎస్సై కొండలరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు,రాయల రాము,కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్,ఎర్రి నరసింహారావు,దుండేటి వీరారెడ్డి,మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, రావూరి ప్రసాద్, దుండేటి కేశవరెడ్డి,గంటల వెంకటా చారి,జక్కంపూడి కిషోర్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, సామినేని రామ అప్పారావు,వేమిరెడ్డి కృష్ణారెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్,గొడుగునూరి



లక్ష్మారెడ్డి, మూకర ప్రసాద్, బండి బాలసౌరి, షేక్ యాకుబ్ పాషా, రావుల గోపి గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్

**మేడిపల్లి, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా పాలస్తీనా దేశం గాజాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. పాలస్తీనాకు సంఘీభావం తెలియజేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద సిపిఐ కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్.బాలమల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అనేక నగరాలలో పాలస్తీనా దేశం గాజా పై ఇజ్రాయిల్ మిలిటరీ చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. అమెరికా సామ్రాజ్య దేశం తమ ఆయుధాలను అమ్ముకోవడం కోసం దేశాల మధ్య యుద్ధం నెలకొల్పి తన ఆయుధ సంపత్తిని అమ్ముకొంటుందని విమర్శించారు. ఇటీవల కాలంలో పాలస్తీనాకు సంఘీభావంగా అమెరికా వైట్ హౌస్ ముందు వేలాదిమంది నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయిల్ నిర్వహిస్తున్న దాడులను ఖండించి, ప్రపంచ శాంతికి అనుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి డి జి సాయిలు గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.దశరథ, ఆర్.కృష్ణమూర్తి, జె.లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఏ ఐ కె ఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల




నరసింహ, జంగయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, మహిళా సమైక్య కార్యదర్శి సి.హెచ్ మాధవి, బి కే ఎం యు మండల కార్యదర్శి కె.మహాలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి.బి.బాలరాజ్, సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారు, సోమరాజు, బొందయ్య, కనకయ్య, సత్యనారాయణ, కృష్ణమూర్తి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపాకలో..

# వెటర్నరీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి



### సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

వలిగొండ అక్టోబర్ 7(నిఘా న్యూస్): వలిగొండ మండలం మొగిలి పాక గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా నాయకులు మామిడి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మొగిలిపాక గ్రామంలో మొగిలి పాక గోపాల్ అధ్యక్షతన జరిగిన సిపిఎం 13వ శాఖ మహాసభలో వారు మాట్లాడుతూ మొగిలి పాక గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ అందుబాటులో లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పశువులతో పాటు గొర్రెల మేకలకు వివిధ రకాల వ్యాధులు ఇబ్బందులు వచ్చినప్పుడు వెటర్నరీ డాక్టర్ అందుబాటులో లేక ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వం వెంటనే వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి డాక్టర్ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ప్రవేశపెట్టి పాఠశాల మూతపడకుండా కాపాడాలని పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు అనుసంధానంగా మొగిలిపాకలో సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని గ్రామంలోని పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అర్హులుగా ఉండి రేషన్ కార్డులు పెన్షన్లు లేని పేదలందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యదర్శిగా గుండెపురి నరసింహను ఎన్నుకోవడం జరిగింది.ఈ మహాసభలో సిపిఎం శాఖ సహాయ కార్యదర్శి సంగి శ్రీనివాస్ నాయకులు మొగిలిపాక జంగయ్య, మర్ల నరసింహ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ పట్టణం లో జరిగే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలకు రావాల్సిందిగా కేంద్రమంత్రి ఎంపీ బండి సంజయ్ ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ని, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ని వారి కార్యాలయాలలో వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ పాలకవర్గ సభ్యులతో కలిసి పూల మొక్క అందించి వేములవాడలో జరిగే సద్దుల బతుకమ్మకు ఆహ్వానించారు.

-వేములవాడ, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**జగిత్యాల, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** ఒక్కేసి.... పువ్వేసి.... చందమామ.... ఒక్క జాములాయే చందమామ.. రామ రామరామ ఉయ్యాలో... రామనే శ్రీరామ ఉయ్యాలో అంటూ మహిళల పాటలతో సద్దుల బతుకమ్మ సంబారాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సాంప్రదాయలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని జగిత్యాల మల్లేశం అకాడమీ చైర్మన్ మల్లేశం అన్నారు. జగిత్యాల్ కాలేజీ గ్రౌండ్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రంగురంగుల పూలతో బతుకమ్మ ను ఒకచోట చేర్చి మల్లేశం అకాడమీ స్టాఫ్, విద్యార్థుల తో బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ ఆటలతో కాలేజీ గ్రౌండ్ లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి దేవేందర్, కౌన్సిలర్ చుక్క నవీన్,మల్లేశం అకాడమీ డైరెక్టర్ రమ ఇంచార్జి వనిత పాల్గొన్నారు.

## పిడిపిఓ ముని కుమారికి మెమో జారీ

**కోట, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓకి మెమో జారీ చేసినట్లు తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి తెలిపారు.కోట ప్రాజెక్టు పరిధిలోని 9 సెక్టార్ల పరిధిలో గల 200 మంది ఆయాలచే కోటలోని ప్రాజెక్టు కార్యాలయంలో బాత్రూములు, మరుగుదొడ్లు కడిగించడం, కార్యాలయం, కార్యాలయం ఆవరణమంతా శుభ్రం చేయించడం, మొక్కలకు నీళ్లు పోయడం ముగ్గులు వేయడం వంటి పనులు బలవంతంగా చేయిస్తున్నట్లు వచ్చిన కథనాలకు పీడీ సీరియస్ అయ్యారు. మెమో జారీ చేసి వివరణ కోరామని సీడీపీఓ వివరణ సంతృప్తికరంగా లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



## చెన్నకేశవస్వామి ఆలయంలో... మోహినీ వన విహారిణీ అలంకరణ



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** పట్టణంలోని పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు సోమవారం చెన్నకేశవస్వామి ఆలయంలో మహాలక్ష్మి దేవికి మోహినీ వన విహారిణీ అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సాయంత్రం మోహినీ వన విహారిణీ అలంకరణ నిర్వహించగా, భక్తులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



జోగులాంబ జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో శ్రీధర్ యువసైన్యం అధినేత శ్రీధర్ రెడ్డి కర్నూల్ జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత భర్త, తిరుపతయ్య తీవ్ర అస్వస్థత గురయ్యారు .విషయం తెలుసుకొని కర్నూల్ లోని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన ఇటిక్యాల మండలం మాజీ ఎంపీపీ భర్త శ్రీధర్ రెడ్డి.

-ఇటిక్యాల, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):

## వాసవీ మాతను దర్శించుకున్న ఎస్పీ దంపతులు



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 7 (నిఘాన్యూస్):** పట్టణంలోని మెయిన్ బజార్ లోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయాన్ని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సోమవారం సతీ సమేతంగా దర్శించుకొన్నారు. సోమవారం అమ్మవారు శ్రీ దేవి వనవిహారిని దేవి అలంకరణతో, రాత్రి బిల్వ వృక్ష నివాసివి పార్వతీదేవి అలంకరణలో దర్శనమివ్వగా ఆయన పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చందు మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**తాండూరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్వర్గీయ మాజీ మంత్రి చందు మహారాజ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్ లాంఛనంగా ప్రారంభించారు. స్వర్గీయ మాజీ మంత్రి చందు మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మహారాజ్ క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. వెంకటేష్ మహారాజ్ క్రికెట్ ఆట ఆడి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు సిద్ధూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సాయిలు గౌడ్, పవన్ ఠాగూర్, రాము నాయక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ దేవాలయ పనులకు శంకుస్థాపన



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీ పెద్దమ్మ దేవాలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అమ్మవారి గుడి నిర్మాణంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు .ముదిరాజ్ సంఘం కుటుంబ సబ్యులు నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## ఉడాయించిన పొదుపు సంఘాల నాయకురాలు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రూపు సభ్యులు



**సిరిసిల్ల, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** గత నాలుగు రోజుల క్రితం 16 లక్షలతో పరరైనా మహిళ సంఘాల సీఏ కళ్యాణి. తంగళ్లపల్లి మండలంలో న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన మహిళలు. కళ్యాణి కనబడక పోవడంతో స్థానిక మహిళా సంఘాల మహిళలు కళ్యాణి ఇంటికి వెళ్లి కుటుంబం సభ్యలను నిలదీయడంతో విషయం బయట పడింది. నాలుగు రోజుల క్రితం డబ్బులతో పరారు అయిందని స్థానిక మహిళ సంఘాల మహిళలు తెలిపారు. ఆలస్యంగా విషయం బయటకు రావడంతో న్యాయం కోసం మహిళలు తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మహిళలు కళ్యాణి కుటుంబ సభ్యులు విషయం తెలుసుకుని ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశామని తెలిపారు మహిళా సంఘం మహిళలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపిన పోలీసులు.

# కాకతీయ సేవా సమితి.. బతుకమ్మ పాటల పోటీలు

**వరంగల్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేటలోనీ కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీల కార్యక్రమాన్ని జనతా పరపతి సంఘం ఆవరణలో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన జనతా పరపతి సంఘం అధ్యక్షులు కెడల మల్లేశం పోటీలను ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ చందన మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ పవిత్రమైన పండుగగా మహిళలు



జరుపుకుంటారు. అందులో భాగంగా రంగసాపేటలోని కాకతీయ సేవా సమితి వారు బతుకమ్మ పాటల పోటీలను మన సాంప్రదాయాలను కాపాడేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహారాములు అధ్యక్షతన జరిగినది. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా జక్కం దామోదర్ ఎలుగు రవికుమార్ బొలిశెట్టి కమలాకర్ చిగిరి కుమారస్వామి కేడల కరుణ పోశాల మాధవి వ్యవహరించారు. ఈ పోటీలలో 12 గ్రూపులు పాల్గొన్నవి ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సద్దుల బతుకమ్మ పండుగ గురువారం బెస్తం చెరువు వద్ద ఇవ్వబడతాయని తెలిపారు. పోటీలను ఉద్దేశించి కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహా రాములు మాట్లాడుతూ తెలంగాణలో మహిళలకు ఎంతో పవిత్రమైన పండుగగా జరుపుకుంటారు. వరంగల్ జిల్లాలోని రంగసాయపేటలో కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో గత 29 సంవత్సరాలుగా మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ పాటల పోటీలు దోహదపడతాయని నరసింహ, రాములు అన్నారు. జనతా పరపతి సంఘం అధ్యక్షులు కేడల మల్లేశం ప్రధాన కార్యదర్శి పోశాల మల్లికార్జున్ కోశాధికారి హనుమాన్ల రమేష్ సేవాసమితి సభ్యులు బొల్లెపల్లి రాజు కత్తెరపల్లి వేణు కొట్టే వినయ్ కుమార్ బొల్లెపల్లి పెద్దరాజు రాజశేఖర్ మహిళలు ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి, జనతా పరపతి సంఘం కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# నిజాంపేట్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

### శాఖపూర్ అభివృద్ధి నా బాధ్యత: ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

**నిజాంపేట్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. కొబ్బరి కాయ కొట్టి పూల మాలవేసిన అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో గానో కృషి చేశారు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. సామాజిక రాజకీయ హక్కుల కోసం, అలాగే భారత రాజ్యాంగ వ్యవస్థాపన



కోసం కృషి చేశారు. మా నాన్న శాసనసభ్యులుగా ఉన్నప్పుడు శాఖాపూర్ ను అభివృద్ధి చేశారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా శాఖాపూర్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాదని అన్నారు. అలాగే వెంటనే రోడ్డు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ మాజీ ఎంపీపీ పండరి రెడ్డి. మాజీ ఎంపీపీ రమేష్ చౌహాన్. పి.ఎ.సి.స్.వైస్ చైర్మన్ రవి. మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి మాజీ ఎంపిటిసి మోహన్, జింకల వెంకటేశం, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ రాథోడ్ జాల శంకర్. ఆర్ ఐ జాన్సన్ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ అలాగే శాఖపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

### హాజరైన కార్పొరేటర్ గీత



**చిలుకా నగర్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో 52 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ కమ్యూనిటీ హాల్ వద్ద నూతన సిసి రోడ్డుకు,కుమ్మరి కుంటలో నూతన సిసి రోడ్డుకు, చిల్కానగర్ గుట్టపైన బ్రహ్మంగారి ఆలయం పక్కన ఓపెన్ జిమ్ కు,నార్త్ కళ్యాణపురి పార్కులో ఓపెన్ జిమ్ కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో దశలవారీగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, చేయాల్సిన పనులు ఇంకా ఎన్నో ఉన్నాయని దశలవారీగా ఒక్కొక్కటిగా అన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టు కున్నామని, చిల్కానగర్ గుట్ట పైన కూడా ఓపెన్ జిమ్ము ఏర్పాటు చేస్తామని, నెల రోజుల్లో ఓపెన్ జిమ్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని వివరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పాల్గొన్నారు.



**చల్లా మహేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ కుమారుడు చల్లా మహేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా సోమవారం స్థానిక జమ్మలమడుగు బైపాస్ లోని శ్రీ విజయేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు 50 దుప్పట్లు పండ్లు బెడ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బంగి శివప్రసాద్ సీతంపల్లి రమణ ఏసు నాథ్ రెడ్డి రామయ్య యాదవ్ నల్లం రవిశంకర్ రవి తదితరులు పాల్గొన్నారు.**

-ప్రొద్దుటూరు అక్టోబర్ 7(నిఘా న్యూస్):

# వెలుగు గుట్టలో పూర్ణాహుతీ మహా మంగళహారతి



**హైదరాబాద్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** వెలుగు గుట్టలో శ్రీ దుర్గా పరమేశ్వరి దేవీ శరన్నవ రాత్రులలో భాగంగా అమ్మ వారు కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం అమ్మ వారికి పంచామృత అభిషేకము, షోడశ ద్రవ్యాలతో అభిషేకము, విశేష అలంకారము, సుహాసినులతో సామూహిక కుంకుమ అర్చనలు, 18 రకాల విశేషమైన మంగళ హారతులు తీర్థప్రసాద వితరణ అత్యంత భక్తి శ్రద్ధలతో విశేషమైన భక్తుల సమక్షంలో జరిగినాయి. అనంతరం చండీ హోమం భక్తుల యోగక్షేమాలను కోరుతూ విశేషంగా జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతీ మహా మంగళహారతి జరిగినది. అనంతరం దాతలచే అన్న ప్రసాద వితరణ ఆ జగన్మాత ప్రసాదంగా భక్తులకు అందించారు. దేవాలయానికి ఉప్పల్ నియోజకవర్గ శాసన సభ్యులు లక్ష్మా రెడ్డి వచ్చి అమ్మ వారి ఆర్జిత సేవలలో పాల్గొని అమ్మ అనుగ్రహం పొందారు. సాయంత్రం వివాహం కావలసిన పిల్లలకు అడ్డంకులను తొలగి చక్కని వైవాహిక జీవితం కలుగుటకు సామూహిక కాత్యాయనీ వ్రతం జరిగినది. అనంతరం అమ్మ వారి ఊంజల్ సేవ తీర్థప్రసాద వితరణ భక్తుల మధ్య విశేషంగా జరిగింది.ఈ కార్యక్రమాలలో గౌరిగే మల్లేష్ సంతోష్ నవీన్ సూర్య ప్రకాష్ కళ్యాణం గీత లక్ష్మీ, కవిత మంజుల హనుమంతు వల్లూరి శ్రీనివాస్ నర్సింగ్, విజయ్ కుమార్, సురేష్ బాబు, రాజుకుమార్ పాండే పాల్గొన్నారు. రేపు అమ్మ వారు శ్రీ మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# ఉచిత ఇసుక సరఫరాకు చర్యలు

**మచిలీపట్నం, అక్టోబరు 7 (నిఘా న్యూస్):** జిల్లాలోని వినియోగదారులకు ఉచిత ఇసుకను అందించేందుకు టెండర్ ప్రక్రియ ద్వారా ఏజెన్సీని గుర్తించి ఖరారు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రీచ్ లలో ఇసుక తవ్వి వాహనముల ద్వారా సమీపంలోని స్టాక్ యార్డులకు చేర్చడం, రవాణా నిమిత్తం ర్యాంపుల నిర్మాణం, అప్రోచ్ రహదారుల నిర్వహణ, స్టాక్ యార్డులలో వినియోగదారుల వాహనాలకు ఇసుక లోడింగ్ చేయడం వంటి ప్రక్రియలకు ఏజెన్సీలను గుర్తించేందుకు నిర్ణీత సమయంలోగా టెండర్ ప్రక్రియను చేపట్టి ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఏజెన్సీని ఖరారు చేసేందుకు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా గనులు భూగర్భనరులు, రవాణా, ఇరిగేషన్ శాఖ అధికారులతో కూడిన సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. స్టాక్ యార్డుకు కనీసం ఇద్దరు చొప్పున షిఫ్ట్ పద్ధతిలో పోలీసు, రెవెన్యూ సిబ్బందిని నియమించడం, సీసీటీవీ ల ఏర్పాటు, మొబైల్ ఫోన్లు, పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ల కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి గందరగోళం తలెత్తకుండా ఉండేందుకు ఇసుక రీచ్ లకు సరిహద్దులను నిర్ణయించి సీసీ పిల్లర్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తాడిగడప మున్సిపాలిటీకు మంజూరైన పనులను చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం



అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఏ ఎస్ పి ప్రసాద్, బందరు ఆర్డిఓ కే స్వాతి, గనులు భూగర్భ వనరుల శాఖ ఏడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి పంటలో... అంతర పంటలతో అధిక లాభాలు

### దమ్మపేటలో కొబ్బరి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన కోట్ల బుజ్జి

**దమ్మపేట, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** కోట్ల వెంకట శ్రీరామారావు (కోట్ల బుజ్జి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొబ్బరి రైతులకు ఇతని పేరు తెలియని వారే ఉండదు. ఈయన కొబ్బరి పంట సాగుకు బ్రాండ్ అంబాసిడర్, ఎన్నో పుస్తకాలు చదివి కొబ్బరి పంటలో అధిక లాభాలు ఎలా సాధించవచ్చు అనే దృఢ నిశ్చయంతో ఎంతో కష్టపడుతూ కొబ్బరి పంటలో అధిక లాభాలు సాధిస్తున్నారు. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల తిరుగుతూ కొబ్బరి పంటపై, కొబ్బరిలో అంతర పంటలపై రైతులకు అవగాహన కలిపిస్తూ పలువురుకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం గ్రామం పల్లిపాలెం గ్రామానికి చెందిన కోట్ల శివరామారావు (కోట్ల బుజ్జి) వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ సభ్యులు ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొబ్బరి ఉత్తమ రైతు కొబ్బరి సాగులో మెలకువలు తెలుసుకొని ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు, జాతీయ గుర్తింపు పొందిన అంబాజీపేట పరిశోధన స్థానం 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కోట్ల శివరామారావు కోట్ల బుజ్జికు వారు ఇతని కొబ్బరి వ్యవసాయ క్షేత్రం ను సందర్శించి కోట్ల బుజ్జి అనే రైతు పేరున వారు రూపొందించిన పుస్తకంలో ఇతని కోసం రెండు పేజీలు కేటాయించారు, అంటే కోట్ల బుజ్జి ఎంత గొప్ప ఉత్తమ రైతు అర్థం చేసుకోవాలి. అందుకుగాను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల బుజ్జికు రాష్ట్ర కొబ్బరి ఉత్తమ రైతు అవార్డు ప్రకటించింది. అంతేకాకుండా వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీలో అడ్వైజరీ కమిటీ మెంబర్ గా ప్రత్యేక స్థానాన్ని కల్పించింది. కోట్ల శివరామారావు కొబ్బరి పంట సాగులో ఆయన స్టైలే వేరు. ఆయనకు ఉన్న 60 ఎకరాల్లో కేవలం కొబ్బరి పంటనే సాగు ప్రతి చెట్టుపై ప్రత్యేక దృష్టి కొబ్బరి పంటలో అధిక లాభాలు సాధిస్తూ ఆదర్శంగా జీవిస్తున్నారు. కొబ్బరి పంటలో అంతర పంటగా కోకో,వక్క, మిరియం, వాగు కాయ, లాంటి పలు రకాల అంతర పంటలు సాగు చేయడమే కాకుండా, కొబ్బరి వ్యవసాయ క్షేత్రంలో ఆవులు ను పెంచుతూ వాటి నుంచి వచ్చే ఎరువుతో సేంద్రియ వ్యవసాయం



చేస్తున్నారు. కొబ్బరి ఆదర్శ రైతు కోట్ల శివరామారావు కోట్ల బుజ్జి ఆయన ఆలోచనలే వేరుగా ఉన్నాయి ,కొబ్బరి పంటలో గేట్ల చుట్టూ డ్రాగన్ ఫ్రూట్, తమలపాకులు సాగు చేయడం ద్వారా కూడా అధిక లాభాలు పొందవచ్చు అని అంటున్నారు. కొబ్బరి వ్యవసాయ క్షేత్రంలో ఒక గుంటను తీసి వాటిలో చేపల పెంపకం, కొబ్బరి వ్యవసాయ క్షేత్రాల్లో కోళ్ల పెంపకం లాంటిది చేపడితే వాటిపై కూడా లాభాలు సాధించవచ్చని అన్నారు. ప్రతి రైతు కొబ్బరి వ్యవసాయ క్షేత్రాల్లోనే ఎక్కువ సమయం కేటాయించాలని అభిప్రాయపడుతున్నారు. ప్రతిరోజు కొబ్బరి వ్యవసాయ క్షేత్రాల్లో పలువురికి ఉపాధి కల్పిస్తూనే, అధిక లాభాలు పొందాలని అభిప్రాయపడుతున్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కొబ్బరి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన తర్వాత నేను కొత్త ప్రపంచాన్ని చూశాను అంటూ చేసిన వాక్య అప్పట్లో సంచలనంగా మారింది.

# సిడిసి చైర్మన్ గా రామ్ రెడ్డి ప్రమాణ స్వీకారం

సంగారెడ్డి, సెప్టెంబర్ 7 (నిఘా న్యూస్): రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని సి డి సి చైర్మన్ రాసిడిసి చైర్మన్ గా రామ్ రెడ్డి ప్రమాణ స్వీకారం రెడ్డి అన్నారు. సోమవారం సదాశివపేట కింగ్స్ ఫక్షన్ హాల్లో సిడిసి చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల హాజరైనారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలిసిన రైతు బిడ్డ రాంరెడ్డి చైర్మన్ పదవి రావడం మంచి పరిణామం అన్నారు.నిరంతరం రైతుల శ్రేయస్సు కోసం పని చేసే వ్యక్తి కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని తెలిపారు. రైతుల కళ్ళల్లో అనందం నింపటానికే రెండు లక్షల



రుణమాఫీ చేసిందని అన్నారు. మాట ఇచ్చిన ప్రకారం ఏక కాలం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసి మాట నిలుపు కున్నారని తెలిపారు. అనంతరం సిడిసి చేర్మేన్ రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం రైతు ప్రభుత్వం వచ్చిందని రైతులకు ఎన్ని కష్టాలు వచ్చిన ప్రభుత్వం ఆ దుకొనుటకే రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. చెరుకు రైతులకు అన్ని విదాల అండగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి సి డి సి చైర్మన్ నియామకం చేసిన రాష్ట ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, రాష్ట వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి నియోజక వర్గ పార్టీ నాయకులు కార్య కర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కెన్ డెవలప్ మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి: ఆరు లక్షలు స్వాధీనం



పెబ్బేరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో నారమ్మగారి కృష్ణారెడ్డి గోదాంలో ఆడుతున్న పేకాట స్థావరంపై పక్కా సమాచారంతో పోలీసుల మెరుపు దాడి నిర్వహించారు.జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ సీఐ నాగేశ్వర్ రెడ్డి, ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ , ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ పోలీసుల ఆధ్వర్యంలో రంగాపురం గ్రామంలో కృష్ణారెడ్డి గోదాంలో ఆడుతున్న పేకాట స్థావరంపై దాడి చేసి, పేకాట ఆడుతున్న 15మందినీ అదుపులోకి తీసుకున్నారు. ఇందులో పల్లె వెంకటయ్య గుడ్డం దొడ్డి ధరూర్,దౌలు దౌధర్ పల్లి,గద్వాల గుంజ పల్లి వీరేష్,మట్టి పేట రాయచూర్, ఆంజనేయులు పారుచర్ల, ధరూర్ అశోక్ గద్వాల్,ఉప్పరి గోపాల్ ఎర్రవల్లి,మద్ది లేటి, కొండేర్, జలీల్ భాషా, రాయచూర్,పాడ రామిరెడ్డి ఎర్రవల్లి,సత్య స్వరూఫ్ గద్వాల,కూర్వ వీరన్న ఎర్రవల్లి, కృష్ణయ్య రంగాపురం,వెంకటన్న కొండేరు,నాగి రెడ్డి, చెలిమిల్ల, పెబ్బేరు,నరసింహా రెడ్డి, పెద్దొడ్డి లను అరెస్ట్ చేసి అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.6 లక్షల35వేల 600, 4 కార్లు,3 ద్విచక్ర వాహనాలు 15 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## మర్రిపల్లిలో పర్యటించిన మాజీమంత్రి కాకాని



మర్రిపల్లి, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండల పరిధిలో ఈదగాలి గ్రామం, పొదలకూరు మండలంలోని మర్రిపల్లి గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈదగాలి గ్రామంలో పెద్దాయన వేమారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డిని కలుసుకొని పలు విషయాలను చర్చించిన కాకాణి. ఈదగాలి ఎస్సి కాలనీలో ఇటీవల మృతి చెందిన పాలెపు జశ్వంత్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాకాణి. పొదలకూరు మండలం మరి పల్లి గ్రామంలో పర్యటించి కార్యకర్తలతో చర్చించిన కాకాణి. మర్రిపల్లి గ్రామ ఉపసర్పంచ్ ప్రసాద్ గారి తండ్రి సమిడిబోయిన పెంచలయ్య మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన కాకాణి. తన పర్యటనలో భాగంగా కాకాణి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రోజు, రోజుకి బలపడుతుందని, తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలు విముఖత చూపిస్తున్నారన్నారు. సర్వేపల్లి లో సోమిరెడ్డి దోపిడీకి అడ్డు, అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. సహజ వనరులను దోపిడీ చేస్తున్న సోమిరెడ్డి, పంచభూతాలను దోపిడీ చేయడానికి కూడా వెనకాడడన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల విలువైన ఇసుక, గ్రావెల్, బూడిద, మట్టి అమ్మేశాడని ఆరోపించారు.

## లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం



అంబర్ పేట, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబర్ పేట మహంకాళి అమ్మవారు సోమవారం లలితాత్రిపుర సుందరి దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, హోమాధి కార్యక్రమాలు జరిగాయి. కుంకుమార్చన కార్యక్రమంలో వందలాదిమంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ దుర్గాప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని భక్తులకు అసౌకర్యం కలకుండా చర్యలు తీసుకున్నారు. అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో దేవాలయం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## స్వర్ణముఖిలో నీటి నిలువ కోసం ఎదురుచూపులు




వాకాడు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం వాకాడు మండల కేంద్రంలో ఉన్నటువంటి స్వర్ణముఖి బ్యారేజ్ ఎన్నో ఆశలతో రైతులకు సాగునీరు అందించాల అనే ఉద్దేశంతో నాటి మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వాకాడు స్వర్ణముఖి నదిలో బ్యారేజ్ నిర్మాణం చేపట్టడం జరిగింది.స్వర్ణముఖి నది పూర్తి స్థాయిలో వర్షాలకి, వరదలకు పరిమితమై మిగతా సమయంలో ఎడారిని తలపిస్తుంది అని చుట్టూ ప్రాంతాల పరిధిలో ఉన్నటువంటి రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వాలు స్వర్ణముఖి నదికి మూడు టీఎంసీ వాటర్ విడుదలకు ఎన్నో ప్రతిపాదనలు పంపించిన నేటికీ కార్యరూపం దాల్చలేదు.నేటి అధికారంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అయినా శాశ్వతంగా మూడు టీఎంసీలు నీళ్లను వదులుటకు జీవోను ఇవ్వాలని ఈ ప్రాంతల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నవంబర్,డిసెంబర్ మాసాలలో వర్షాధారంతో స్వర్ణముఖి నదిలో నీరునిల్వ ఉంచిన జనవరి ఆఖరికి అంతా నీళ్లు ఇంకిపోతున్నాయి అని ప్రజలు అంటున్నారు. రైతులు సంవత్సరానికి రెండు పంటలు సరిపడ నీళ్లు లేకపోయినా ఒక్క పంటకు పండే సామర్థ్యం స్వర్ణముఖి నదిలో నిల్వ ఉండేందుకు వీలు లేకపోయింది అని ప్రజలు వాళ్ళ బాధను విన్నవించుకుంటున్నారు. స్వర్ణముఖి బ్యారేజ్ తూపిలి కెనాల్ ద్వారా కోట,వాకాడు, చిట్టమూరు సుమారు పదివేల ఎకరాలు పంట భూమి ఉంది. స్వర్ణముఖి నది ఆధారపడి బ్రతుకుతున్న రైతులు బ్యారేజీ ఎత్తు గేట్లను పెంచితే నీళ్లు నిలువ ఉంచేందుకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు.

## నాళేశ్వర్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



నిజామాబాద్/నవీపేట్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): నాళేశ్వర్ గ్రామంలో సోమవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా జరిపారు. గ్రామంలోని మహిళలు సంప్రదాయ వస్త్రాలు ధరించి, పూలను అందంగా పేర్చి, బతుకమ్మలను తయారు చేసి వేడుకలో పాల్గొన్నారు. ఈ పండుగను ముఖ్యంగా అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి దసరా వరకు 9 రోజులు పాటు జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ సార్వజనీనతను, సహజ పూల అందాన్ని, సమాజంలో స్త్రీల మహోన్నతతను చాటిచెప్పే అత్యంత ప్రతిష్టాత్మక పండుగగా పేర్కొనవచ్చు. పండుగలో భాగంగా, మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మలను పేర్చి, ఆ పూలతో భూమాతను ఆరాధిస్తూ సాంప్రదాయ గీతాలు పాడతారు. ఈ పండుగలో పాడిన పాటలు, చేసుకున్న కోలాటాలు సాంప్రదాయ కీర్తనలకు ప్రాధాన్యతనిచ్చాయి. ప్రతి పాట కూడా బతుకమ్మ పూల అందాన్ని, ప్రకృతి వనరుల ప్రాముఖ్యతను వివరించింది. ఈ వేడుకలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శ్యామ్, రాజు, నవీన్, సాయినాథ్, లక్ష్మణ్, రాములు, రాజేందర్, ఆక్లేష్, సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, మాజి సర్పంచ్ సరీన్, నర్సింగ్ రావు, గ్రామస్థులు రమేష్, గణేష్, సంజీవ్ తదితరులు పాల్గొని పండుగను మరింత శోభాయమానంగా తీర్చిదిద్దారు.

## జిల్లాలో అందుబాటులోకి రానున్న.. మరో మూడు ఇసుక రీచ్లు



రాయచోటి, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): అన్నమయ్య జిల్లాలో ఉచిత ఇసుక కోసం ఏపీ సాండ్ మేనేజ్మెంట్ వెబ్ పోర్టల్ ద్వారా, లేదా సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవచ్చుని, త్వరలో మరో మూడు ఇసుక రీచులు అందుబాటులోకి రానున్నాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మీడియా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్ నందు అన్నమయ్య జిల్లాలో అమలవుతున్న ఇసుక పాలసీ, ఇసుక రవాణా, ఇసుకను దరఖాస్తు చేసుకునే విధానం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ రామకూరి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఉచిత ఇసుక పాలసీ పటిష్టంగా అమలవుతోందని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఇప్పటివరకు మూడు ఇసుక రీచ్ లు ఉన్నాయని, మరో మూడు ఇసుక రీచ్ లను అక్టోబర్ 16 తారీకు కల్లా అందుబాటులోకి తేనున్నామన్నారు. రాజంపేట మండలం బోడిగుంటపల్లి గ్రామం నుంచి ప్రతిరోజు 6000 మెట్రిక్ టన్నుల ఇసుక రవాణా అవుతున్నదని అని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఇప్పటివరకు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తెచ్చామని మరో మూడు ఇసుక రీచ్లు అందుబాటులోకి వస్తే మరో 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి రానున్నదని తెలిపారు. ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని దరఖాస్తుదారుడు నిర్వహణకు ఒక టన్నుకు 307 రూపాయలను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నమయ్య జిల్లాలోనే ఇంత తక్కువ మొత్తంలో నిర్వహణ ఖర్చు ఉందని తెలిపారు. నిర్వహణ ఖర్చు కాకుండా రవాణా ఖర్చు దీనికి అధనం అని తెలిపారు.జిల్లాలో ఇసుక కావాలనుకునే వారు ఏపీ సాండ్ మేనేజ్మెంట్ అనే వెబ్ పోర్టల్ లో కానీ లేదా సచివాలయాలలో గాని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకోనే వారు ఆదివారం నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు ఎక్కడికి రవాణా చేయాలి అనే అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నారని అన్నారు. ప్రభుత్వ వాహనంతో రవాణా కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు దరఖాస్తుదారు ఎక్కడ ఉన్నారు అనే అంశాన్ని తెలపాల్సిన అవసరం లేదని, ఇసుకను ఎక్కడికి రవాణా చేయాలి అని అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నాలన్నారు. ఈ సమావేశంలో ఏడి మైన్స్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## జీఓ 317పై.. నిర్ణయం తీసుకోని న్యాయం చేయండి



### క్యాబినెట్ సబ్ కమిటీని కోరిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్

హైదరాబాద్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): గత ప్రభుత్వం తెచ్చిన జీఓ నం.317 రాష్ట్రంలోని ఉద్యోగులకు శాపంగా మారిందని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. జీఓ 317పై వెంటనే నిర్ణయం తీసుకొని రాష్ట్రంలోని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడమే జీఓ నం.317పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ, సభ్యులు శ్రీధర్ బాబును కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి జీఓతో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. జీఓ నం.317లో భాగంగా స్పౌజ్, మెడికల్, మ్యూచువల్ బదిలీలు జరిగేలా చూడాలని కోరారు. దీనిపై చైర్మన్ దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఇదే అంశంపై చైర్మన్తో పాటు మిగతా సభ్యులు సానుకూలంగా స్పందించడం జరిగింది. 317 జీవో లో భాగంగా స్పౌజ్, మ్యూచువల్, మెడికల్ గ్రౌండ్ లలో ఉద్యోగుల కేటాయింపు పై క్యాబినెట్ సబ్ కమిటీ సానుకూలత వ్యక్తం చేసింది. త్వరలో ఉద్యోగుల కేటాయింపుపై ఉత్తర్వులను వెల్లడించాలని ఆయా శాఖల అధికారులను క్యాబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. కార్యక్రమంలో టీజీ ఉద్యోగుల జేఏసీ నేతలు కె.రామకృష్ణ, డా.జి.నిర్మల, రమేష్ పాక, స్పౌజ్ ఫోరం ప్రతినిధులు వివేక్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్ల పోచంపల్లి లో నవరాత్రి ఉత్సవాలు



మేడ్చల్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపా లిటీలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారు 5వ రోజు మహాచండి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఒక్కొక్క రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ సమితి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## సత్యనారాయణ స్వామి ఆలయంలో.. వైష్ణవీ దేవి అలంకరణ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): పట్టణంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం 5వ రోజు స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో చాముండేశ్వరి అమ్మవారికి నిర్వహిస్తున్న అలంకారాలలో వైష్ణవీ దేవి అలంకారం, తోటోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అమ్మవారికి పూజలు హోమాలు నిర్వహించారు. సాయంత్రం వైష్ణవీ దేవి అలంకరణ నిర్వహించగా, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శాస్త్రీయ కళలను నవతరానికి పరిచయం చేయాలి

### టీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్వల్ చందర్



హైదరాబాద్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్): భారతీయ శాస్త్రీయ కళలను నవతరానికి పరిచయం చేయడంతో పాటు ప్రోత్సహించాలని దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగే ఉజ్వల్ చందర్ అన్నారు. సోమవారం నగరంలోని అక్షయ్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ లో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో ఆచరించే పండుగలు అన్ని ప్రకృతితో ముడిపడి ఉన్నాయని వీటి ప్రాధాన్యతను తర్వాత తరాలు మర్చిపోకుండా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఉజ్వల్ చందర్ సౌజన్యంతో జరిగిన నవరాత్రి ఉత్సవాల్లో తార ఆర్ట్స్ అకాడమీ నృత్య కళాకారుల కూచిపూడి డాన్స్ ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో కూచిపూడి కళాకారులు ప్రణవి, తుమాటి, శ్రీనిధి, లావణ్య, శ్రావణి, ఐశ్వర్య, దుర్గ, దివ్య కీర్తన, శ్రీమయి హర్షిత, సహస్ర, హిమాన్య, సాన్వి, మహోమై, తేజస్విని, సిరి చందన పాల్గొన్నారు.



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శ్రేయా రెడ్డి వివాహ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి అందించారు.
– మల్కాజిగిరి, అక్టోబర్7 (నిఘా న్యూస్):

# ఇళ్ల స్థలాల పేరుతో...
# జర్నలిస్టులను మోసం చేయకండి

### మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్

**కోరుట్ల, అక్టోబర్ 7(నిఘా న్యూస్):** యూనియన్లలో సభ్యత్వం ఇవ్వడానికి అబద్ధాలు,మాయ మాటలు, రహస్య సమావేశాలు నిర్వహించి పబ్బం గడుపు కోవడానికి ఇండ్ల స్థలాల పేరుతో జర్నలిస్టులను మోసం చేయడం సరికాదని కోరుట్ల మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ హితవు పలికారు. ఈ సందర్భంగా సోమవారం మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యతే ధ్యేయంగా ఒక ఉన్నతమైన ఆలోచనలతో చక్కని క్రమశిక్షణ గల జర్నలిస్టులను తయారు చేసేందుకు,మన ప్రెస్ క్లబ్‌కు అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించి జర్నలిస్టుల సంక్షేమము కోసం పాత్రికేయులు అందరికీ పదిహేను లక్షల ఇన్సూరెన్స్‌లు చేపించి సమాజంలో గుర్తింపు పొందేందుకు మన ప్రెస్ క్లబ్ కోరుట్ల పేరుతో ట్యాగ్‌లను ఆర్డీఓ ద్వారా ఆవిష్కరింపజేసి, జర్నలిస్టులకు అందించి, మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు, ముగ్గుల పోటీలు,మహా అన్న ప్రసాద వితరణ నిమజ్జనం రోజు భక్తి శ్రద్ధలతో మన ప్రెస్ క్లబ్ పేరుతో టీ షర్టులు ముద్రించి జర్నలిస్టులు అంటే ఇలాగే ఉండాలి అనే విధంగా నిమజ్జనోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించామని. యువ జర్నలిస్టులను ప్రతి రోజు వార్తలు వ్రాసేలా తయారు చేసి యాక్టివిటీగా ఉంటూ చక్కని వాతావరణంలో ఉన్న జర్నలిస్టులను కొంతమంది స్వార్థపూరిత నాయకులు వారిని ఎలాగైనా తమ యూనియన్ లో చేర్చుకోవాలని యూనియన్‌లోకి వస్తే ఇళ్ల స్థలాలు ఇస్తాం అంటూ ఓ మంచి చెడు తెలియని విలేకరులను మన ప్రెస్ క్లబ్‌లోని పాత్రికేయులను ఎలాగైనా యూనియన్‌లోకి మార్చాలని, అధ్యక్ష పదవి ఇస్తామని విలేకరులను నమ్మించడం, ఇలాంటి దుశ్చర్యలతో ఒక యూనియన్‌లో ప్రశాంతంగా ఉన్న పాత్రికేయులను మరో యూనియన్ లోకి చేర్చుకోవడం పనికిమాలిన చర్యగా మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.




## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏఎస్ఐ



**మేడ్చల్, అక్టోబర్ 7(నిఘా న్యూస్):** పోలీస్ అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ మధుసూదన్ ఒక కేసు విషయంలో స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి రూ.50 వేలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు సోమవారం సాయంత్రం మేడ్చల్ పోలీస్ స్టేషన్లో బాధితుడు ఏఎస్ఐ మధుసూదన్‌కు 50వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో ఏసీబీ అధికారులు మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైను విచారిస్తున్నారు.

## నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఇద్దరి అరెస్ట్



**అంబర్‌పేట్, అక్టోబర్ 7(నిఘా న్యూస్):** నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠాను టాస్క్ ఫోర్స్ పోలీసు అరెస్టు చేశారు. అంబర్ పేట్ ఓవైసీ నగర్‌కు చెందిన మహమ్మద్ ఇమహఫుజ్ ఇక్బాల్ (41)రామంతాపూర్ రోడ్‌లో ఎమ్మెస్ ఎంటర్‌ప్రైజెస్ పేరా జిరాక్స్ సెంటర్ ను నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా ఇక్బాల్ బేగంపేట్ ప్రకాష్ నగర్ చెందిన షేక్ ఇల్యాస్ అహ్మద్ (34)తో కలిసి టెన్త్,ఇంటర్, డిగ్రీకి సంబంధించిన నకిలీ సర్టిఫికెట్లను తయారు చేస్తున్నారు. వీరు కంప్యూటర్‌లో సర్టిఫికెట్లను ఎడిట్ చేసి కలర్ జిరాక్స్ ప్రింట్ తీసి నిరుద్యోగుల వద్ద భారీగా డబ్బులు తీసుకుని విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ అధికారులు, అంబర్ పేట్ పోలీసులు జిరాక్స్ సెంటర్‌పై దాడి చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వీరి నుండి 84 నకిలీ సర్టిఫికేట్స్, కంప్యూటర్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## గిరిజనుల గుడిసెల తొలగింపు

### ఏటూరు నాగారం రేంజ్ ఆఫీస్ అధికారి అబ్దుల్ రెహమాన్



**ఏటూరునాగారం, అక్టోబర్7 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రోహిర్, చల్పాక ప్రధాన రహదారి ప్రక్కన గత 3,4నెలలుగా అటవీ భూమిలో అక్రమంగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న రొయ్యూరు, శంకరాజుపల్లి గిరిజనుల గుడిసెలను సోమవారం అటవీ అధికారులు తమ సిబ్బందితో,పోలీసుల సమక్షంలో జేసిబి సహాయంతో సుమారు 80గుడిసెలను తొలగించారు. ఈ సందర్భంగా ఏటూరు నాగారం రేంజ్ ఆఫీస్ అధికారి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ రెండు గ్రామాల గుడిసె వాసులకు పలుమార్లు నోటీసులు ఇచ్చి ఖాళీ చేయమని చెప్పినప్పటికీ, లెక్క చేయకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రిజర్వ్ ఫారెస్ట్ లోని తాత్కాలిక గుడిసెలను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్‌కు పెట్టింది పేరన్నారు. హైదరాబాదులో హైడ్రా ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి లడ్డు అంటూ ప్రభుత్వ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చే అంశాలు తెరమీదకి తీసుకొచ్చారన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనపై వుంచిన బాధ్యత సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు.

శ్రీనివాసుని దయవలన సత్యమే నిరూపణ అవుతుందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటైన సిట్ ను రద్దు చేసింది సుప్రీంకోర్టు సిబిఐ విచారణకు ఆదేశించిందని వివరించారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చేందుకు ప్రశ్నిస్తూనే ఉంటామని, చంద్రబాబు అధికారం లోకి వచ్చి నాలుగు నెలలు అయింది ఇచ్చిన ఒక్క హామీ తప్ప ఏది నెరవేర్చలేదని విమర్శించారు. చిన్నపిల్లలను, మహిళలను అత్యాచారాలు చేసి చంపేస్తున్న ఈ ప్రభుత్వం గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. పుంగనూరులో నంద్యాలలో ఇలా వరుస హత్యలు అత్యాచారాలు జరుగుతున్న కూటమి ప్రభుత్వానికి చలనం లేదన్నారు. ప్రజల మనసుల్లో విష బీజాలు నాటడం చంద్రబాబుకు అలవాటే అన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చేందుకు ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, సుబ్బారెడ్డి, భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు గంజికుంట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీఆర్ఎస్‌పై ప్రజలకు నమ్మకం పోయింది

### మహేశ్వరం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్



**బాలాపూర్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ సభ్యత్వ నమోదు కీలకమని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ కేంద్రంలో బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని, అన్ని వర్గాల నుండి సభ్యత్వాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేషన్ సభ్యత్వ నమోదు కన్వీనర్ నడికుడ యాదగిరి, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, రేసు నర్సింహారెడ్డి, బెల్దే రాజు, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు చిత్రం శ్రీనివాస్, కందికంటి శ్రీనివాస్ గౌడ్, సాయి సంతోష్, సతీష్ నంద, బంగారు సాహిల్ శరత్ చంద్ర, మల్లేష్, ప్రవీణ్ గౌడ్, మహేందర్, శివ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత అనుమతులు లేకుండా పశువైద్యం

### తహసీల్దార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల ఫిర్యాదు



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** ఎలాంటి అనుమతులు, అర్హత లేకుండా కుక్కలకు వైద్యం చేస్తున్న దంపతులపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ గంగయ్య కు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ స్థానిక శ్రీనివాస నగర్ లో ఉన్న తెల్లాకుల మనోహర్ అనే వ్యక్తి అతని భార్య ఇరువురు కలిసి కుక్కలకు అనేక వ్యాధులకు సంబంధించి చికిత్సలు చేయడం చాలా ఏళ్లుగా జరుగుతోందని తెలిపారు. అయితే వారికి ఎలాంటి అనుమతులు లేకపోయినప్పటికీ భారీ స్థాయిలో ఫీజులు వసూలు చేస్తూ మందులను అందిస్తున్నారని దీనివల్ల ఇప్పటికే చాలా కుక్కలు చనిపోవడం జరిగిందని వాపోయారు. వెంటనే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ప్రొద్దుటూరు తాసిల్దార్ గంగయ్య మాట్లాడుతూ ఇలా అనుమతులు లేకుండా జీవాలకు గాని మనుషులకు గాని చికిత్సలు చేయరాదని దీనిపై సంబంధిత అధికారులకు ఫియాదు చేసి త్వరలోనే చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు.

## అనూహ్యా రెడ్డికి... లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అవార్డు



**హైదరాబాద్, అక్టోబర్ 7 (నిఘా న్యూస్):** అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అక్కడి అష్మోలెన్ మ్యూజియంలో నిర్వహించిన 55వ అంతర్జాతీయ సదస్సు, అవార్డుల వేడుకలో నగరానికి చెందిన వ్యాపార దిగ్గజం, కళాబంధు డాక్టర్ జి.అనూహ్యా రెడ్డి అసాధారణ వ్యాపార నైపుణ్యాలకు గాను అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవం పొందారు. ఎం.ఎస్.జీ అడ్వర్ట్ లిమిటెడ్ నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రపంచ నాయకులను, వివిధ రంగాలలోని ప్రతిభావంతులను సన్మానించడానికి వేదికగా అయ్యింది. ఈ సందర్భంగా డాక్టర్ జి.అనూహ్యా రెడ్డిని నితీష్ అరోరా వ్యాపార రంగంలో ఆమె చేసిన అసాధారణ పనుల కోసం నామినేట్ చేయగా, ఆమెకు 'బిజినెస్ మావెరిక్ అవార్డు' (వ్యాపార దిగ్గజం)ను ప్రదానం చేశారు. ఆక్స్‌ఫర్డ్ లార్డ్ మేయర్ మైక్ రోలీ ఆమెకు ఈ పురస్కారం ప్రదానం చేసినట్లు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లండన్ వేదికపై నగర కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటిన అనూహ్యా రెడ్డికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తున్న ఇజ్రాయిల్

- అలీన విధానానికి తిలోదకాలు ఇచ్చిన మోడీ
- ఖమ్మంలో వామపక్షాల నిరసన ప్రదర్శన




**ఖమ్మం, అక్టోబర్ 7(నిఘా న్యూస్):** పాలస్తీనాపై ఏడాదిగా యుద్ధం చేస్తున్న ఇజ్రాయిల్ ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తున్నదని వామపక్షాల నేతలు ఆరోపించారు. యుద్ధంతో వేలాది మంది ప్రాణాలు బలిగొంటుందని లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారని వారు తెలిపారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో వామపక్షాల నాయకులు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద ముసుగులో ఇజ్రాయిల్ యుద్ధకాండ కొనసాగిస్తుందని, గాజాపై జరిపిన దాడుల్లో 50 వేల మంది మరణించారని ఇందులో 75 శాతం వృద్ధులు, పిల్లలే ఉన్నారని వారు తెలిపారు. ఇజ్రాయిల్ పశ్చిమాసియా దేశాలపై యుద్ధానికి తెగబడుతుందని దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన నెలకొందన్నారు. అంతర్జాతీయ న్యాయ స్థానం ఐక్యరాజ్య సమితి హెచ్చరించినా దాడులను ఇజ్రాయిల్ ఆపకపోవడం శోచనీయమన్నారు. చమురు సంస్థలపై ఆధిపత్యం కోసం ఇజ్రాయిల్ యుద్ధం చేస్తుందని, ఇజ్రాయిల్ ముడి చమురుపై ఆధిపత్యం, అమెరికాకు ఆయుధాలు అమ్మకం జరగాలని ఈ రెండు దేశాలు కుట్ర ఫలితమే ఈ యుద్ధమని వామపక్ష నేతలు తెలిపారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎన్డి నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు ప్రసంగించగా యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, నగర కార్యదర్శి ఎస్‌కె.జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, గాదె లక్ష్మి నారాయణ, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, బోడా వీరన్న, రవి, రామకృష్ణ, సిపిఎం నాయకులు వై.విక్రం, పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీను, కళ్యాణం వెంకటేశ్వరరావు, రవీంద్ర నాయక్, మాదినేని రమేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు కార్మికుల మృతి



**మేడ్చల్, అక్టోబర్ 7(నిఘా న్యూస్):** విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ గ్రామ పరిధిలోని శ్రీనివాస్ లాజిస్టిక్ గోదాంలో కంపెనీని వేరే చోటికి షిఫ్ట్ చేసే క్రమంలో విష్ణు ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ఆరు మంది కార్మికులు పనిచేస్తుండగా ఇనుప నిచ్చెన 11 కేవి వైరుకు తగిలి ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత



**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 7(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి జాఫర్ గూడ గ్రామ రెవెన్యూ సర్వే నం.319 భూదాన భూమిలో అక్రమంగా నిర్మించిన ఒక ఇంటితో పాటు బేస్మిట్ నిర్మాణాన్ని సోమవారం రెవెన్యూ అధికారులు జేసిబితో కూల్చివేశారు. అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com